విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పాలక సంస్థ మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ స్కూల్ వక్కలోపేటలో నేషనల్ స్పోర్ట్స్ డే నిర్వహించారు. ఈ సదర్భంగా ఎస్టీయు జిల్లా మైనార్టీ కన్వీనర్ మరియు స్కూల్ హెడ్ టీచర్ ఎస్. నజీబుల్లా మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో బాగా కష్టపడి ఇష్టపడి చదివి మరీయు క్రీడలలో కూడ తమ నైపణ్యాభివృద్ధి చూపాల్సిన అవసరం ఉంది అని తమకు ఇష్టమైన క్రీడలతో తమ నైపణ్యంతో ఉన్నత స్థాయికి ఎదిగాలన్నారు. అనంతరం విద్యార్థులకు చేస్ గేమ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక చిన్న చౌక్ లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరికృష్ణ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్చంద్ గౌరవ సూచికంగా ఆయన పుట్టినరోజు అయిన ఆగస్టు 29న జరుపుకుంటారు. ఈ దినోత్సవాన్ని భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు కొన్ని పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంధ్య రెడ్డి, పిఈటి జై చంద్ర నాగార్జున, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నందమూరి హరికృష్ణ వర్ధంతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నందమూరి బాలకృష్ణ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విఎస్ అమీర్ బాబు నగర పార్టీ కార్యాలయంలో కీ.శే. నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ కొమ్మలపాటి సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరేంద్ర, గౌస్ నగర్ సయ్యద్ వల్లి, అల్లా బకాష్, మజీద్ భాష, జాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాసి వారి వివాహ మహోత్సవం

విశాలాంధ్ర-సిద్దవటం : కడప నగరంలోని శ్రీనివాస గార్డెన్ లో ఆదివారం వైసీపీ నాయకులు ఉపాసి వెంకట రమణారెడ్డి అన్న కుమార్తె ఉపాసి వెంకట సుబ్బారెడ్డి కుమార్తె శ్రీజ, శ్రీకాంత్ రెడ్డిల వివా హం ఘనంగా జరిగింది. వివాహ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజా ద్ బాషా, జెడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీటీసి ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వినర్ రాజశేఖర్ రెడ్డి, సిద్దవటం మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వైసీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు అధికారులకు సూచించారు. పట్టణ పరిధిలోని 30 వార్డు లో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై పరిశీలిం చి ఆ ప్రాంతాన్ని సందర్శిం చారు. అక్కడి సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషన రు నరసింహారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టరు మురళీధర్, ఏఈ లోకేష్‌లను ఆదేశించారు. కార్యక్రమంలో వారి వెంట కౌన్సిలర్ షాహిదా, వార్డు ఇన్చార్జి సిద్దయ్యలు పాల్గొన్నారు.

వైభవంగా జెట్పీటిసి శ్రీకాంత్ రెడ్డి సోదరి వివాహ వేడుకలు

విశాలాంధ్ర-సిద్ధవటం : మండలంలోని మూలపల్లి గ్రామ పంచాయతీలో మండల వైఎస్ ఆర్సిపి నాయకులు ఉపాసి రమణ రెడ్డి సోదరుని కుమార్తె, మండల జెట్పీటిసి శ్రీకాంత్ రెడ్డి సోదరి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాజంపేట నియోజకవర్గం నాయకులు విజయసాగర్ రెడ్డిలు పాల్గొన్ని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బండి మునిరెడ్డి, పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్‌నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని కోనంపేట పంచాయతీలోని కే వడ్డేపల్లికి చెందిన నాగవేణి (22) అనే వివాహిత మంగళవారం తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపారు. మృతురాలు చక్రాయపేట మండలం కొండుగారిపల్లి చెందిన ఓ వ్యక్తితో రెండు సంవత్సరాల క్రితం వివాహమైందని అయితే ఈ మధ్యకాలంలో తన పుట్టినిల్లు అయిన లక్కిరెడ్డిపల్లి మండలం కోలంపేట గ్రామం కే వడ్డేపల్లిలో తమ వద్దనే ఉంటూ మంగళవారం కడుపు నొప్పి తాళలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి, తాసిల్దార్ ఉదయ శంకర్ రాజులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులు క్రీడ రంగాలలో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : విద్యార్థులు క్రీడా రంగాలలో ముందుకు సాగాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదిన పురస్కరించుకొని పాఠశాలల్లో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి హాకీ ఇతని క్రీడల్లో ముందుకు సాగాలి అని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో కోకో, కబడ్డీ వాలీబాల్ బ్యాట్మెంట్ క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ గ్రూప్1, 2 ఖాళీల సంఖ్య పెంచాలి

సెప్టెంబర్‌లో చలో విజయవాడ : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీ గ్రూప్ 1కి 89 గ్రూప్ 2కి 508 లకు మాత్రమే ఆర్థిక శాఖ ఆమోదం తెలపడం దుర్మార్గమనీ గ్రూప్ 1 లో 500గ్రూప్ 2లో 2500 పై చిలుకు ఖాళీలు ఉన్నాయని ఖాళీలు అన్నింటినీ భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం రారా గ్రంథాల యంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ ఒకసారి కూడా ఇవ్వలేదని గ్రూప్ 2 నోటిఫికేషన్ కోసం లక్షలాదిమంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో హాస్టల్లో రూమ్లలో ఉంటూ సన్నద్ధమవుతూ ఉన్నారని ఇప్పుడు కేవలం 508 ఉద్యోగాల భర్తీకే ఆర్థిక శాఖ ఆమోదం తెలపటం నిరుద్యోగులను తడి గుడ్డతో గొంతు కోయటమేనన్నారు మే నెలలో గ్రూప్ 1,2 లో 1000 పైగా ఖాళీలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపి ఇప్పుడు అడ్డుకట్ట వేయటం ఏమిటని ప్రశ్నించారు.నాలుగు సంవత్సరాల ముందు ఉన్న ఖాళీలు, నాలుగేళ్లలో పదవీ విరమణ పొందిన వారి ఖాళీలు తోపాటు13జిల్లాలను విభజించి 26 జిల్లాలు గా 50 రెవెన్యూ డివిజన్‌లను 75 గా చేశారని ఏపీపీఎస్సీ గ్రూప్ 2సంబంధించి దాదాపు 2500 పై చిలుకు గ్రూప్ 1 సంబంధించి 500కు పైచిలుకు ఖాళీలు ఉన్నాయని పూర్తిగా వాటిని భర్తీ చేయాలన్నారు ఎన్నికలలో అధికారం చేపట్టేందుకు నిరుద్యోగులకు ఖాళీగా ఉన్న 2,30,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని అందుకు అనుగుణంగా ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ ఇస్తానని నమ్మబలికిన ఇవ్వకుండా నిరుద్యోగులను నిలువునా మోసం చేశారన్నారు. గ్రూప్ 2, 1తో పాటు ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి పెళ్ళి వయసు వచ్చి పోతున్నా కోచింగ్ సెంటర్లలో హాస్టల్లో రూమ్లలో ఉంటూ పుస్తకాల పురుగులైన నిరుద్యోగులు లక్షల్లో ఉన్నారన్నారు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగాలు 20,000 ఖాళీలు ఉన్నాయని గత ఎనిమిది నెలలుగా ఊరిస్తున్నారే తప్ప వాటిని భర్తీ చేయలేదన్నారు. ఉపాధ్యాయ, అధ్యాపక ఉద్యోగాలు దాదాపు 60 వేలు ఉన్నా భర్తీ చేయకుండా విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు ఏపీపీఎస్సీ గ్రూప్ 1,2 ఉద్యోగాలూసంఖ్య పెంచి భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగుల తిరుగుబాటు తప్పదని సెప్టెంబర్‌లో నిరుద్యోగులతో చలో విజయవాడ పోరట కార్యక్రమం రూపొందిస్తున్నామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్ల అధ్యక్షులు బి దస్తగిరి, నగర అధ్యక్ష కార్యదర్శులు సి శివ నాగేంద్ర, ఎస్ కే మైనుద్దిన్ , ఉపాధ్యక్షులు సంజీవ్ , నాగార్జున సహాయ కార్యదర్శి చైతన్య, లు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ కోసం ప్రయత్నించే వారిపై చర్యలు

విశాలాంధ్ర-పులివెందుల: జిల్లాలో డేకాయ్ ఆపరేషన్ల ద్వారా ఎవరైనా లింగనిర్ధారణ కోసం ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని డిప్యూటీ డెమో రమణమ్మ హెచ్చరించారు. వేముల కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మంగళవారం పిసిపిఎన్‌డిటి చట్టంపై విద్యార్థినీలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రమణమ్మ విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమేకానీ, వారి మధ్య వివక్షత ఉండరాదన్నారు. పుట్టబోయే బిడ్డ ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాలల్లో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయన్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే పిసిపిఎన్‌డిటి చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి పెంచుటకు తగిన నిఘా ఉంటుందన్నారు. ప్రతి సాకన్ సెంటరును రెండు నెలలకు ఒకసారి ప్రోగ్రాం ఆఫీసర్స్ ద్వారా తనిఖీ చేస్తారన్నారు. జిల్లాలో జరిగిన ప్రతి అబార్షన్‌పై నిఘా ఉంచుతారన్నారు. ఒకరు లేక ఇద్దరు ఆడపిల్లలు కలిగి గర్భం ధరించి వారిని కాన్పు అయ్యేంత వరకు ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలు నిఘా ఉంచుతారని తెలిపారు. లింగనిర్ధా రణ కోసం ప్రయత్నిస్తే ఆ స్కాన్ సెంటరు వారిని, ప్రోత్సహించినవారిని విక్షార్హులుగా ప్రభుత్వం నిర్ధారిస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎమ్ శారద, హెల్త్ ఎడ్యుకేటర కల్యాని, ఆరోగ్య కార్యకర్త, అశ్విని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాదర్ బంగ్లా - మాచుపల్లి బ్రిడ్జి నిర్మాణానికి కృషి

విశాలాంధ్ర-సిద్దవటం : ఖాదర్ బంగ్లా - మాచుపల్లి పెన్నానదిపై బ్రిడ్జి నిర్మా ణానికి కృషి చేస్తానని వైఎస్ఆర్సీపీ రాజంపేట నియోజకవర్గం నాయకులు గాలివీటి విజయ్ సాగర్ రెడ్డి(మదన్ రెడ్డి) తెలిపారు. మండలంలోని మూలపల్లిలో మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణానికి వీలైనంత త్వరగా ఎంపీ మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రతిపాదనలు తయారు చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు చేపడ్తామన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చేసిందని ప్రచార ఆర్భాటంలో మాత్రం వెనుకడుగులో ఉందన్నారు. గతంలో రాష్ట్రంలో రోడ్లు సరిగా లేవని గగ్గోలు పెట్టిన ప్రతిపక్ష పార్టీలు రోడ్లు వేయించాక ఆ ప్రస్తావనే మరిచారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ లో ప్రపంచ వ్యాప్తంగా వున్న పెద్ద పెద్ద కంపెనీలు ఇండస్ట్రీలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందేనన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని ఒక్క వీరబల్లి మండలంలోనే రూ.9 కోట్లతో పంప్డ్ స్టోరేజ్ పవర్ జనరేషన్ వచ్చిందని మరో రెండు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నిత్యపూజస్వామి ఆలయ ఛైర్మెన్ బండి మునిరెడ్డి, తుర్రా ప్రతాప్, నాగం నరసింహా రెడ్డి, రాయుడు, సుబ్బారెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాల పర్యవేక్షణ

విశాలాంధ్ర- కమలాపురం : మండలంలోని పెద్దచెప్పలి గ్రామం సమీపం లోని వరి పొలాలలో వరి పైరు లో పంటకోత ప్రయోగాలను కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని ఎం సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద చెప్పలి గ్రామ పరిధిలో నలుగురి రైతుల వరి పొలాల్లో 5లి 5 మీటర్లలో పంట కోత ప్రయోగాలను నిర్వహించగా సరాసరి 8.225 కిలోగ్రామ్స్ దిగుబడి వచ్చినది. ఆమె తెలిపారు. ఈ పంట కోత ప్రయోగాల ఆధారంగానే రైతులకు పంట నష్ట పరిహారం అనేది లెక్కించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద చెప్పలి గ్రామ వ్యవసాయ సహాయకులు సి. శ్రావణి, మంజుల మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులతో ఏడు శుద్ధి నీటి కేంద్రాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో 7 శుద్ధినీటి కేంద్రాలకే (వాటర్‌ప్లాంట్లు) ట్రేడ్ లైసెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా వారు అనధికారికంగా కనీసం ట్రేడ్ లైసెన్స్ కూడా పొందకుండానే తమ వ్యాపారాలను గత కొంతకాలంగా నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నప్పటికీ సంబందిత పురపాలిక శాఖ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తుండడం విమర్శలకు దారితీస్తోంది. పురపాలిక రాబడిని పెంచుకొనే దిశగా వ్యాపార సంస్థల ద్వారా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వార్షిక పన్నుల రూపంలో అవకాశం ఉన్నప్ప టికీ ఆ దిశగా చర్యలు లేవని చెప్పవచ్చు. పురపాలికలోని శానిటేషన్ విభాగం ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తుంది. పట్టణంలోని 9 వార్డు సచివాలయాల పరిధిలో 9 మంది శానిటేషన్ కార్యదర్శులు ఉన్నారు. వీరితో పాటు పారిశుధ్య కార్మికులను పర్యవేక్షించేందుకు వీలుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ కూడా ఉన్నారు. అయితే పట్టణ పరిధిలో ఎన్ని శుద్ధి నీటి కేంద్రాలు ఉన్నది కూడా వీరి వద్ద గణాంకాలు లేవంటే వీరి పనితీరును అర్థం చేసుకోవచ్చు. పురపాలికలో వీరు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ట్రేడ్ లైసెన్స్‌లు పొందని వ్యాపార సంస్థలపై చర్యలకు ఉపక్రమించాల్సి ఉంది. కానీ ఏ కారణం చేతనో ఆ పని చేయడం లేదు. దీంతో ఎక్కడ పడితే అక్కడ జనావాసాల మధ్యనే ఎలాంటి అనుమతులు లేని శుద్ధి నీటి కేంద్రాలతో పాటు ఇతరత్రా వ్యాపార సంస్థలు పుట్టుకొచ్చాయి. అయినా తమకేమీ సంబందం లేనట్లు వీరు వ్యవహరించడం కొసమెరుపు. క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరిపితే ట్రేడ్ లైసెన్స్‌లు పొందని దుకాణాలను గుర్తించే వీలుంటుంది. కానీ ఈ చర్యలకు సదరు సిబ్బంది, ఉద్యోగులు శ్రీకారం చుట్టడం లేదు. ఇప్పటికైనా సదరు యంత్రాంగం ట్రేడ్ లైసెన్స్‌లు లేని వ్యాపార సంస్థలను గుర్తించి పురపాలిక ఆదాయం పెంచేలా చర్యలకు ఉపక్రమిస్తారని ఆశిద్దాం.

ప్రభుత్వ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయండి

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామ పంచాయతీల వారీగా సచివాలయా లు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్‌క్లినిక్ సెంటర్ పెండింగ్‌లో ఉన్న భవణాలు వేగవంతం చేయాలని మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఈఈ రామచంద్రారెడ్డి, అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, కాంట్రాక్టర్లు కలిసి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా న్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందుబాటు లో అధికారులు నుండి పాలన కొనసాగించాలని సచివాలయం పరిధిలో ఉన్న పెండింగ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఎస్సీ వారి ఆధ్వర్యంలో అన్ని గ్రామపం చాయతీలు సందర్శించి జరుగుతున్న పనులపై అవగాహణ కల్పించడం జరిగిందని వారు తెలిపారు. ఇచ్చిన గడువులోపల పనులు వేగవంతం చేయా లని కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ప్రతాప్‌రావు, కాంట్రాక్టర్ రాళ్లపాటి, వల్లి శివారెడ్డి పాల్గొన్నారు.

పాలకమండలి సభ్యునికి సన్మానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా కడప జిల్లా వాసి ఆర్.వెంకటసుబ్బారెడ్డి(మాసీమ బాబు) కు పాలకమండలి సభ్యునిగా ఇవ్వడంతో ఆయనను బ్రహ్మంగారి మఠం వైసీపీ నాయకులు మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మణ్యం శంకర్‌రెడ్డి, మండల కన్వీనర్ జోగయ్య, బండి సుబ్బరాజ ఆయనను సత్కరించి అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది

జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ తుషార్ డ్యూడి

విశాలాంధ్ర - కడప : కడప నగర శివారు లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ రిమ్స్ ఆడిటోరియంలో మంగళవారం రోజు వైద్య విద్యార్థుల స్పోర్ట్స్ డే ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డ్యూడి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వైద్యవృత్తి ఎంతో పవిత్రమైంది. వైద్య విద్యార్థులు స్పోర్ట్స్ డే నిర్వహించుకోవడం అభినందనీ యమని పేర్కొన్నారు. కడప ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వైద్య కళాశాల విద్యార్థులు నేషనల్ స్పోర్ట్స్ డే నిర్వహించుకోవడం ఆహ్లాదకరం, అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు ఎస్పీ తుషార్ డ్యూడికి ఘనంగా స్వాగతం పలికారు. క్రీడలు ఆహ్లాదకరాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయన్నారు. క్రీడలతో పాటు వైద్య విద్యలు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే ఆకాంక్షిస్తామన్నారు. ఇటీవల జరిగిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాల్లో ఇంటర్ కాలేజ్‌లలో గెలుపొందిన విద్యార్థుల జట్లకు వచ్చిన గోల్డ్ మెడల్స్‌ను ట్రోఫీలను అందజేసి అభినందించారు. తర్వాత ఎస్పీ తుషార్ డ్యూడిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సురేశ్వర్ రెడ్డి, ఏ1 శానిటేషన్ కాంట్రాక్టర్ బాలనారాయన రెడ్డి, వైద్య విద్యార్థులు, వైద్య అధ్యాపకులు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-వేంపల్లె: తెలుగభాషోద్ధరణ కోసం గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు చిరస్మరణీయమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కొనియాడారు. జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరిం చుకుని కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చం ద్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ధ్యాన్‌చంద్ గురించి చేసిన తులసిరెడ్డి ఉపన్యాసం ఆధ్యంతమూ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శలు అలరించాయి.కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో ముందస్తు రాఖీ వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్ నందు రాఖీ పండుగను పురస్కరించుకొని ముందస్తు రాఖి వేడుకలను ప్రిన్సిపల్ గీతా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు రాఖీలతో వచ్చి తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ విధంగా విద్యార్థు లతో పండుగల యొక్క సెలబ్రేషన్స్ నిర్వహించడాన్ని చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపల్ గీతాకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక నారాయణ స్కూల్‌లోనే ఈ విధంగా చిన్న పిల్లలతో చదువుతో పాటు రోజుకు యాక్టివిటీ నిర్వహించి వాళ్ళల్లో ఉత్సాహం పెంచడానికి మేము స్వాగతిస్తు న్నామని తల్లిదండ్రులు తెలిపారు.

వాహనాల వేలం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో పన్నులు చెల్లించకుండా మరియు నియమ నిబంధనలు ఉల్లంఘనలు చేసి తిరుగుతున్న వాహనాలపై కేసులు నమోదు చేసి జప్తు చేయబడి, వాహన యజమానులచే విడుదల పత్రం పొందని 116 వాహనాలకు మంగళవారం ఉదయం స్థానిక ఆర్టీసీ డిపో నందు వేలం నిర్వహించినట్లు ఉప రవాణా కమిషనర్ ఇ.మీరాప్రసాద్ తెలిపారు. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి 14 లక్షల ఇరవై వేల రూపాయల ఆదాయం చేకూరిందన్నారు. జిల్లాలో సకాలంలో పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి వాటిపై ప్రత్యేక తనిఖీ బృందాలతో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసివాహన యజమానుల నుంచి కట్టవలసిన పన్నులతో పాటుగా 200% పెనాల్టీ కూడా వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఇతర చట్టపరమైన చర్యలు కూడా తీసుకోబడతాయని కావున వాహన యజమానులు సకాలంలో పన్నులు చెల్లించవలసిందిగా కోరారు. మీ వాహనములు ఇప్పటికే స్క్రాప్ కు వేసినట్లయితే ఈ క్వార్టర్ వరకు చెల్లించవలసిన పన్నులు చెల్లించి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ కొరకు అప్లై చేయాలని ఆయన తెలిపారు.

స్పెషలిస్ట్ వైద్యుల నియామకాలు పూర్తి

లామినార్ ఆపరేషన్ థియేటర్లు, డెలివరీ రూమ్‌లు, ఇతర సదుపాయాలు
తల్లి బిడ్డతో ఉచిత ప్రయాణ సేవలు: డీసీహెచ్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వై.హిమదేవి వెల్లడి

విశాలాంధ్ర-కడప : జిల్లాలోని కమ్యూనిటీ ఆసుపత్రులలో కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందిస్తాం. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గైనకాలజీ ,పిడియాట్రిక్స్, అనస్థీషియా, జనరల్ మెడికల్, జనరల్ సర్జికల్, ఆర్థోపెడిక్, ఆఫ్తమాలజీ, ఇయన్‌టి సేవలు, వంద పడకల ఏరియా ఆసుపత్రులు, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా చర్మ వ్యాధుల సేవలు అందుబాటులో ఉన్నాయి. స్పెషలిస్ట్ వైద్యులు స్టాఫ్ నర్స్ నియామకాలను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేయడం జరిగింది. ఎమ్మారై సిటీస్కాన్, టిఫా స్కాన్, అల్ట్రాసౌండ్ స్కాన్ సహా అత్యాధునిక లామినార్ ఆపరేషన్ థియేటర్లో సదుపాయాలను అందుబాటులోకి తెచ్చింది. వీటి సహాయంతో గైనిక్ సర్జరీ పీడియాట్రిక్ తదితర నిష్ణాతులైన వైద్యులతో సేవలను మెరుగుపరచనున్నది. దీనికి తోడు ప్రతినెల గర్భిణీల చెకప్ నిమిత్తం తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ సహాయంతో ఉచిత ప్రయాణ సేవలను అందుబాటులోకి తెచ్చామని పేర్కొంటున్న సందర్భంగా డీసీహెచ్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వై.హిమ దేవితో 'విశాలాంధ్ర' ముఖాముఖి...

ప్రశ్న : జిల్లాలోని సిహెచ్ ఆసుపత్రులు ఎన్ని ?

జవాబు : ఉమ్మడి జిల్లా పరిధిలో 7 సిహెచ్‌సిలు, 2 ఏరియా హాస్పిటల్స్, ఒక జిల్లా ఆస్పత్రి ఉన్నాయి. వీటిలో వివిధ రకాల వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచడమైంది. ప్రతి సీహెచ్‌సిలో సైతం డ్యూటీ డాక్టర్లు 24 గంటలూ అందుబాటులో ఉండటం గమనార్హం.

ప్రశ్న : ఓపి సేవల వివరాలు తెలపండి ?

జవాబు : జిల్లాలోని 10 ఆస్పత్రుల్లో నెల వారిగా 1,45,500 మంది ఔట్ పేషంట్లకు వైద్య సేవలు అందుతున్నాయి. ఏప్రిల్ నుంచి 85 శాతం నుంచి 92 శాతానికి ఒపి సేవల్లో పెరుగుదల కనిపిస్తోంది. వీటితో పాటు ల్యాబ్ టెస్టులు, ఎక్స్ రే తదితర సేవలు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న : ఐపీ సేవల గురించి చెప్పండి ?

జవాబు : డీసీహెచ్ఎస్ పరిధిలో ప్రతినెల 13200 మంది ఇన్ పేషెంట్ రోగులు ఉన్నారు. గతంలో 80శాతం నుంచి 123 శాతానికి ఆపరేషన్ పెంచడం గమనార్హం. ఇందులో ఆపరేషన్స్, నార్మల్ డెలివరీస్, సిజేరియన్ మరియు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పెరిగాయి. ల్యాబ్‌టెస్టుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

ప్రశ్న : వైద్యుల కొరతపై మాట్లాడండి ?

జవాబు : రాష్ట్ర ప్రభుత్వం నిరవధిక రిక్రూట్మెంట్ ప్రాసెస్ ద్వారా సాధారణ వైద్యుల దగ్గర నుంచి స్పెషలిస్ట్ వైద్యులను పెద్ద ఎత్తున రిక్రూట్మెంట్ చేసింది. ఇందులో భాగంగా 120 మంది వైద్యులు 40 మంది స్టాఫ్ నర్సులు అదనంగా రావడం అయింది. ఫలితంగా జిల్లాలోని ప్రతి సిహెచ్‌లో సాధారణ వైద్యుల దగ్గర నుంచి కళ్ళు, ఎముకలు, కీళ్లు, చెవి, గుండె, గైనిక్, అనస్తీసియా, సంబంధింత వైద్య నిపుణులతో పాటు స్టాఫ్ నర్స్ పోస్టుల వరకు కొరత లేకుండా పోయింది.

ప్రశ్న : అత్యాధునిక వైద్య సేవలను వివరించండి ?

జవాబు : హైరిస్క్ గర్భిణీలు, అనీమియా రోగులకు సెకండరీ హెల్త్ కేర్ హాస్పిటల్స్‌లో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అయింది. అనీమియా రోగులకు ఐరన్, ఇంజక్షన్స్, బ్లడ్ ట్రాన్సుఫ్యూషన్ సదుపాయాలు ఉన్నాయి. సిజేరియన్ ఆపరేషన్ డెలివరీస్ నిర్వహణకు అవసరమైన అత్యధిక పరికరాలు, ల్యామినర్ ఆపరేషన్ థియేటర్ వంటి అత్యధిక సదుపాయాలు ఉన్నాయి. వీటి సహాయంతో కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందించేందుకు సిద్ధమవుతున్నాయి.

ప్రశ్న : గర్భిణీలకు గల సదుపాయాలు ఏమిటి ?

జవాబు : తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ద్వారా ప్రతినెల గర్భిణీలు చెకప్, ఉచిత ప్రయాణ సేవలను అందుబాటులోకి తేవడమైంది. డెలివరీస్‌తో పాటు డే కేర్ ట్రీట్మెంట్ సదుపాయాన్ని అందుబాటులోకి ఉంచడమైంది. గర్భస్థ శిశు ఆరోగ్య పరిస్థితిని సమీక్షించడానికి టిఫా స్కాన్ నిర్వహణకు ఆరోగ్యశ్రీ సదుపాయం కలిగిన ప్రైవేట్ స్కానింగ్ సెంటర్‌లో ఉచిత సేవలు పొందేందుకు చర్యలు తీసుకోవడమైంది.

ప్రశ్న : టెలి మెడిసిన్ సేవలు గురించి వివరించండి ?

జవాబు : ప్రొద్దుటూరు సిహెచ్ పరిధిలో టెలి మెడిసిన్ సేవలు అందిస్తున్నాం. ఇందులో గైనకాలజీ జనరల్ మెడిసిన్ పీడియాట్రిక్ విభాగాల్లో టెలిమెడియన్ సదుపాయాలు ఉన్నాయి. రోజు 500 నుంచి 700 మందికి టెలి సేవలను అందిస్తున్నాం.

ప్రశ్న : దయాలసిస్ కేంద్రాల గురించి చెప్పండి?

జవాబు : జిల్లాలో ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రి, పులివెందుల ఏరియా ఆస్పత్రిలో దయాలసిస్ కేంద్రాలు ఉన్నాయి. తాజాగా బద్వేల్ సిహెచ్‌లో దయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం.

ప్రశ్న : ఆరోగ్యశ్రీ సేవలు ఎలా ఉన్నాయి ?

జవాబు : జిల్లాలోని అన్ని సిహెచ్‌లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన 3225 రకాల వ్యాధులకు ఆరోగ్యశ్రీ సేవలు అందించడం జరుగుతుంది.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



మహిళా పోలీసుల సేవలు అభినందనీయం: ఎస్పీ

విశాలాంధ్ర-కడప : బాల్య వివాహాలు అరికట్టడం లో, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో మహిళా పోలీసుల సేవలు అభినందనీయమని జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఇటీవలి కాలంలో విధుల్లో అత్యుత్తమ పనితీరు కనబరచిన 30 మంది మహిళా పోలీసులను అభినందించి ప్రశంసా పత్రాలు అందచేశారు. ఆయా వార్డు, గ్రామ సచివాలయాల పరిధిలో విధులు నిర్వర్తించే మహిళా పోలీసులు స్కూల్ డ్రాప్ ఔట్స్ గుర్తించి తిరిగి స్కూళ్లలో చేర్పించేలా కృషి చేయడం, ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యక్రమాల గురించి క్షేత్ర స్థాయిలో ఆరా తీసి ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) తుషార్ డూడి ఐ.పి.ఎస్, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

నేడు కడపకు సిపిఐ బస్సు యాత్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : "రాష్ట్రాన్ని రక్షించుకుందాం..దేశాన్ని కాపాడుకుందాం".. నినాదంతో ఈనెల 17న విశాఖ లో ప్రారంభమైన సిపిఐ రాష్ట్ర బస్సు యాత్ర ఈనెల 30 న నేడు సాయంత్రం 4 గంటలకు కడప నగరంకు చేరుకుంటుందని సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ పేర్కొన్నారు. రాజంపేట బైపాస్ రోడ్డు వైపు గల కడప వైయస్సార్ సర్కిల్ లో బస్సు జాతాకు సిపిఐ శ్రేణులు స్వాగతం పలుకుతారని.. అక్కడ నుండి బస్సు వెంట స్కూటర్ ర్యాలీ గా అప్సరా సర్కిల్-ఆర్టీసీ బస్టాండ్ -కోటిరెడ్డి సర్కిల్ -ఎన్టీఆర్ సర్కిల్-7 రోడ్లు వరకు.. అనంతరం సాయంత్రం 5గంటలకు పాత కలెక్టరేట్/ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె. రామక్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు,జి. ఈశ్వరయ్య, ప్రజాసంఘాల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కళాకారులు తదితరులు బస్సు యాత్ర వెంట ఉన్నారన్నారు. బహిరంగ సభ అనంతరం సాయంత్రం 6-30 గంటలకు నగర ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం చిలకల బావి వద్ద గల జీఎం మ్యారేజ్ హాల్ నందు జరుగుతున్నదని, ఈ సమావేశంకు సిపిఐ రాష్ట్ర నాయకులతో పాటు మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ బాషా, మాజీ ఎమ్మెల్యే గఫూర్, బాబుభాయ్, ఫరూక్ తదితరులు హాజరవుతున్నారన్నారు. సిపిఐ బస్సు యాత్ర సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

తైక్వాండోలో 'లిగోరి' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - మైదుకూరు : బెంగళూరులో ఈ నెల 27వ తేదీ జరిగిన 1 ఎస్‌టి నేషనల్ ఓపెన్ తైక్వండో ఛాంపియన్షిప్ కెరాటి పోటీలలో ఎస్ టి.ఆల్ఫోన్స్ లిగోరి స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. నలుగురు విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా నలుగురూ పి.రాహుల్,ఎస్. ఎండి.రీహాన్, ఎస్. తౌసిఫ్, యు.దక్షత, బంగారు పథకాలు సొంతం చేసుకున్నారు. ఈమేరకు స్కూల్ చైర్మన్ ఎం.ఎం.బాషా మాట్లాడుతూ తమ విద్యార్థుల మేధస్సు అంచనా వేసి పోటీలకి పంపామని ,గెలుస్తారని నమ్మకం మాకు దృడంగా ఉండేదని చెప్పసాగారు. ఇలాంటి పోటీలలో నిత్యం మా విద్యార్థులు పాల్గొంటారని తెలియచేసారు.స్కూల్ కరెస్పాండంట్ టి.ఇందిరా జయ దేవి కూడా వారికి అభినందనలు తెలిపారు.

అసౌకర్యాన్ని తొలగించండి

టవర్ వీధి వాసుల మొర

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని ముద్దనూరు రోడ్డు టవర్ వీధిలో తేలికపాటి వర్షాలకే నీరు నిలిచి నడిచేందుకు కూడా వీలులేని అసౌకర్యాన్ని తొలగించాలని కోరుతూ పలువురు మహిళలు మంగళవారం స్థానిక మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్‌ను కలిసి మొరపెట్టుకున్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను పలు దఫాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఫలితం లేదని వారు వాపోయారు. వర్షపునీరు ఎటూపోయేందుకు వీలు లేకుండా జలాశయంగా మారి తమకు అసౌకర్యం కలుగుతోందని వారు కమీషనర్‌కు వివరించారు. దీంతో స్పందించిన కమీషనర్ మాట్లాడుతూ సిమెంటు రోడ్డు ఏర్పాటు కాస్త సమయం పట్టే నేపథ్యంలో వర్షపునీటిని ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఘనంగా గిడుగు రామూర్తి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గిడుగు రామమూర్తి జయంతి కార్యక్రమంను జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు నిర్వహిచడం జరిగింది. మొదటగా గిడుగు రామ మూర్తి చిత్రపటంకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమమలో డిప్యూటీ లైబ్రేరియన్ ఇ.పవన్ కుమార్ మాట్లాడుతూ గిడుగువారి వ్యవహారిక భాషోద్యమం వల్ల ఆధునిక సాహిత్యం కొత్త సొగసులు సంతరించుకుంది. అతని రచనా వైవిధ్యం, వైశిష్ట్యంతో పుష్టిచేకూరింది అని తెలియజేసారు. మన మందరం తెలుగు భాషా అభివృద్ధికి పాటుపడాలని అయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, శ్రీనివాసచారి, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది బాబ్జి, సుబ్రమణ్యం, రమణ, శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - కమలాపురం : సెప్టెంబర్ నెల 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్(ప్రజా న్యాయ పీఠం) నిర్వహిస్తున్నట్లు కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు వారు తెలియజేస్తూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు కమలాపురం కోర్టులో సెప్టెంబర్ 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ఉదయం 10:30 గంటలకు నిర్వహిస్తారని తెలిపారు. అన్ని రకాల రాజీ పడే సివిల్, క్రిమినల్ కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చునన్నారు.

రాష్ట్ర భవిష్యత్తుకు టీడీపీ భరోసా : పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, అన్నీ వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వటం తెలుగుదేశంతోనే సాధ్యమని మైదుకూరు టిడిపి ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు.భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చాపాడు మండలం, సీతారామపురం గ్రామంలో పర్యటించిన పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం సుధాకర్ రెడ్డి తో పాటు ,యం.నరసింహారెడ్డి, మధు సూదన్ రెడ్డి , అయ్యవారు పల్లి మునిశేఖర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి,శేఖర్ రెడ్డి, నాయాబ్ రసూల్,మధు,మిల్లు శీను, నారాయణ రెడ్డి, సుదర్శన్, నారపురెడ్డి, శీను, కిరణ్, అశోక్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం ఇంత అధ్వానమా?

వార్డు పర్యటనలో కౌన్సిలర్ ఇర్ఫాన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 13వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉన్న విశయాన్ని ఆ ప్రాంత ప్రజలు వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష దృష్టికి తీసుకుపోవడంతో మంగళవారం వార్డులో కౌన్సిలర్ ఇర్ఫాన్ పర్యటించారు. 13వ వార్డులోని మనోజిరావు వీధి, శ్రీనివాసనగర్, కోనేటికాల్వ వీధి, శివాలయం వీధిలో కౌన్సిలర్ ఇర్ఫాన్ పర్యటించి ప్రజల సమస్యలను విన్నారు. కోనేటి కాల్వవీధిలోని అర్చన థియోటర్ ప్రాంతంలో కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని కాలువల్లో పూడికలు కూడ తీయలేదని ఆ ప్రాంత ప్రజలు కౌన్సిలర్‌కు వివరించారు. అదేవిధంగా బీవీఎస్ థియోటర్ ఎదురుగా ఉన్న మనోజిరావు వీధిలో మద్యం దుకాణం ఉండటంతో రోడ్డుపైనే మద్యం తాగుతూ నడుచుకుంటూ వెళ్లే మహిళలు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నామని ప్రజలు కౌన్సిలర్‌కు తెలిపారు. అలాగే మద్యం తాగిన గ్లాసులు కూడికలు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కౌన్సిలర్ ఆ ప్రాంత సీఐ దృష్టికి సమస్యను తీసుకువెల్తానని, రోడ్లపై మద్యం తాగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకో వాలని కోరుతానని అన్నారు. పారిశుద్ధ్యం అధ్వాన్నంగ ఉందని మున్సిపల్ కమీషనర్ దృష్టికి, శానిటరి అధికారుల దృష్టికి తీసుకెల్లాలని కౌన్సిల్ సమావేశంలో కూడ పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉందన విశయంపై మాట్లాడిన కమీషనర్ చర్యలు తీసుకోకపోవడం దారుణం అని ప్రజలకు వివరించారు. శ్రీనివాస్‌నగర్‌లో కంప పెరిగి పందులు చేరి మరింత దుర్వాన్ని వెదజల్లుతున్నాయని ఆ ప్రాంత ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ కమీషనర్ సమస్యలను వెంటనే స్పందించాలని పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉన్న ప్రాంతాల్లో పర్యటించి అక్కడ దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని ఇదివరకేతాను కౌన్సిల్ సమావేశంలో కూడ 13వవార్డులో పారిశుద్ధ్యంపై మాట్లాడానని అయిన అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిని గుంతలు పడ్డాయని దీనివల్ల వృద్ధులు, గర్భినీలు కింద పడి గాయాలపాలు అవుతున్నారన్నారు. వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు.

బ్రాహ్మణులకు బాసటగా నిలుస్తా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రామేశ్వరం బైపాస్ వద్ద నుండి ఆర్టీపీపీకి వెల్లేదారిలో ఉన్న బ్రాహ్మణ కులస్థుల స్మశానవాటిక అభివృద్ధి, మౌళిక సదుపాయాల కోసం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగిన చదువు, సంస్కారం ఉన్న బ్రాహ్మణ కుటుంబం అంటే తనకెంతో అభిమానం అన్నారు. వారి ఆచార వ్యవహారాలు చాలా గొప్పగా ఉంటాయని అందులో వారి కుటుంబానికి చెందిన వారెవరైన మరణిస్తే నాలుగైదు రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు అనువైన ప్రదేశం లేక ఇన్నా ల్లు ఇబ్బంది పడ్డారని, విశయం తెలిసిన వెంటనే తాను రూ.25 లక్షలతో విద్యుత్ పరికరం, భవనం, నీటి వసతిగృహం తదితర ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, కౌన్సిలర్ పాతకోట మునివంశీధర్‌రెడ్డి, డీఈ దస్తగిరి, బ్రాహ్మణ సంఘం సభ్యులు మరియు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మఒడి లాంటి చల్లనైనది తెలుగుబాష



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం లోని స్థానిక శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగుబాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మొదట డిగ్రీ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ మాధవ రెడ్డి తెలుగు వ్యవహారిక బాష ఉద్యమ పితామ హుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిం చి తెలుగు అధ్యాపకులు ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అమ్మ ఒడిలాంటి చల్లదనాన్ని ఇచ్చేది తెలుగుబాష అని, ఇది ద్రావిడ బాష కుటుంబానికి చెందిన బాష అని ప్రాంతీయ బాషల్లో అత్యధికంగా మాట్లాడే బాషల్లో తెలుగు బాష అని కొనిఆడారు. మరి ఇంతటి ప్రాముఖ్యత, గొప్పతనం కలిగిన మనమాతృ బాషను మనం పరబాషా వ్యామోహంలో పడి విస్మరించడం తగదని ప్రభుత్వాలు బాష పరిరక్షణ కోసం బలమైన చట్టాలు తీసుకోని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్, బాలసుబ్బయ్య, కిరణ్, రామకృష్ణతులసీ, విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్ నందు ప్రిన్సిపల్ గీతా ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల తెలుగు కవుల యొక్క వేషధారణ ధరించి అలరించారు. ప్రిన్సిపల్ గీతా మాట్లాడుతూ దేశంలో ఎన్ని భాషలు ఉన్న తెలుగు భాష యొక్క గొప్పతనం వేరన్నారు దేశ భాషలందు తెలుగు లెస్స అని మహానుభావులు ఊరికే అనలేదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, తెలుగు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : చదువుతో పాటు ఆటపాటలు క్రీడలు ముఖ్య మేనని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు స్థానిక అన్నమాచార్య కళాశాలలో క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం మాట్లాడుతూ మేజర్ ధ్యాన్చంద్ క్రీడలకు చేసిన విశేష కృషిని కొనియాడారు. ధ్యాన్చంద్ ఒక హాకీ మాంత్రికుడిగా, పద్మభూషణ్ అవార్డు గ్రహీతగా, రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ మేజర్‌గా భారతదేశానికి ఒలంపిక్ క్రీడల నందు వరుసగా 1928,1932, మరియు 1936లో ఈయన కెప్టెన్సీ ఆధ్వర్యంలో బంగారు పథకాలను సాధించడంతో పాటు దాదాపు 189 హాకీ మ్యాచులు ఆడి 400 గోల్స్ పైగా సాధించారన్నారు. జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధిలో సౌత్ జోన్ క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విదేశీ తరహాలో రెడీమేడ్ దస్తుల తయారీ అభినందనీయం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆదిత్యాబిర్ల కంపెనీలో ప్రఖ్యాతి గాంచిన లూయిస్, వాన్‌హ్యూసెన్, పీటర్ ఇంగ్లాండ్ వంటి విదేశీ బ్రాండ్ల తరహాలో ఇక్కడ రెడీమేడ్ దుస్తులను తయారు చేయడం అభినందనీయమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు కొనియాడారు. స్థానిక ఏపీ కార్ల్ భవనం నందు సీఎం జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు ఎంతో ప్రతిష్టాత్తంగా ప్రారంభించిన ఆదిత్యాబిర్లా కంపెనీలో తయారవుతున్న దుస్తులను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఇక్కడ తాత్కాలిక భవనాలలో సుమారు 500 మంది మహిళలతో ఉత్పత్తి ప్రారంభించారన్నారు. ప్రారంభించిన అనతికాలంలో విదేశీ తరహాలో దుస్తులను తయారు చేయడం గర్వంగా ఉందన్నారు. ఆదిత్యాబిర్లా కంపెనీ మేనేజరు జయకుమార్ మాట్లాడుతూ కంపెనీ ప్రారంభంలోనే ఉత్పత్తి ప్రారంభించడం కంపెనీ చరిత్రలో ప్రథమమన్నారు. ఇందుకు సహకరించిన సీఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కోడి రమణ, కంపెనీ హెచ్‌ఆర్, పిఆర్‌వో కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆడుదాం - ఆంధ్రా పోటీలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి గల క్రీడాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్థానిక మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుండి పట్టణ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలను ప్రభు త్వం నిర్వహించబోతోందని ఆయన వివరించారు. అందులో భాగంగా క్రికెట్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలలో పాల్గొనేందుకు 15 సంవత్సరాలు నిండిన బాలబాలికలు (క్రీడాకారులు) దరఖాస్తుకు అర్హులన్నారు. పాల్గొనదలచిన వారు తమ పరిధిలోని సచివాలయాల్లో సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు.

ప్రజలకు వేగవంతమైన సేవలు అందించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మున్సిపాలిటీలలోని ప్రజలకు వేగ వంతమైన, మెరుగైన సేవలందిం చడంలో నిర్లక్ష్యం చేస్తే జిల్లా ఉన్నత అధికారులు తీసుకునే దండన చర్య లకు భాధ్యులు అవుతారని, జిల్లా మాస్టర్ ట్రైనర్ గద్దె చంద్ర శేఖర్ రావు సచివాలయం ఉద్యోగుల హితవు పలికారు. మంగళవారం కడప కార్పొరేషన్ పరిదిలోని నీహార్ శిక్షణా కేంద్రలో పులివెందుల, బద్వేలు,కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు మున్సిపాలిట సచివాలయం ఉద్యోగుల నాలుగు రోజుల శిక్షణ ముగిం పు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాల యం ఉద్యోగులకు ,విధులు, భాద్యతల గురించి వివరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించబడటంలో జాప్యం చేయరాదని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాలు సంక్షేమ పథకాలు ను అర్హులైన పేదలందరికి అందే లా చూడాలని తెలిపారు. శిక్షణ అనంతరం శిక్షణలో పాల్గొన్నా సచివాలయం ఉద్యోగులందరికి మాస్టర్ ట్రైనర్ గద్దె చంద్ర శేఖర్ రావు సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు.

హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే సహించం

విశాలాంధ్ర-వేంపల్లె: హిందువుల మనోభావా లను దెబ్బతీస్తే సహిం చేదిలేదని బిజెవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిహరి ప్రసాద్ హెచ్చరించారు. ఈ విషయమై ఆయన మంగళవారం హిందూ బంధువులతో కలిసి ఆంజనేయస్వామి ఆలయం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాపరు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ హిందూ దేవాలయాల పాలక మండలిలో ఆ్యమస్తులను, నిందితులను రాజకీయ నిరుద్యోగులకు పునరావస కేంద్రాలుగా మారుస్తూ హిందువు మనోధైర్యాన్ని దెబ్బతీయానుకోవడం మూర్ఖత్వమన్నారు. ప్రపంచ ంలో ఉన్నత క్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, బోర్డు కమిటీ సభ్యులు ఎలాంటి మచ్చలేని నాయకులను, హిందువులనే నియమించాల్సి ఉందన్నారు. తిరుమల పవిత్రను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలిపిరి మెట్ట దారిన వెళ్లే వెంకన్న భక్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలల్లో విగ్రహాల విధ్వంసం, బలవంతపు మత మార్పిడిలును అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రామచంద్రారెడ్డి, సుష్మ, సునిల్‌కుమార్, దొంత వీరయ్య, శ్రీకృష్ణ ఆలయ కమిటీ అధ్యక్ష/డు దేరంగుల రామాంజనేయులు, శివ, సుబ్బయ్య, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి యువతరానికి ధ్యాన్‌చంద్ మార్గదర్శి

విశాలాంధ్ర- పులివెందుల: నేటి యువతరానికి ధ్యాన్ చంద్‌సింగ్ మార్గ దర్శి అని ఆహర విజ్ఞానశాస్త్ర సాంకేతి క కళాశాల అసోసి యేట్ డీన్ ఎమ్ఎస్ బేగ్ అన్నారు. స్థానిక ఫుడ్ టెక్నాలజీ కళాశాలలో మంగళ వారం క్రీడాదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ కీర్తిని విశ్వవ్యాప్తంగా వ్యాపింజేసిన ధ్యాన్‌చంద్ అందరి కీ స్ఫూర్తికావాలన్నా రు. భారతదేఆనికి ఒలంపిక్ క్రీడా పథకాలు, ధ్యాన్‌చంద్ కృషిని విద్యార్థులకు సవివరంగా వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేష్, నజ్మా, నివేదిత, ఏడుకొండలు, సాయి శ్రీనివాస్, రాజశేఖర్, సుబ్బారెడ్డి, పావనిదీప్తి, జయమ్మ, ఎస్‌వి సుబ్బారెడ్డి,పాల్గొన్నారు.

వేంపల్లెలో: వేంపల్లెలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భం గా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసరు ఓబుల రెడ్డిలు మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జీవిం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయ కమన్నారు. ఫిజికల్ డైరెక్టరు తేజేంద్ర మాట్లాడుతూ వహాకీ భారత్ సభ్యుడిగా కెప్టెన్‌గా విశిష్ట సేవలు అందిస్తూ ఒలంపిక్స్ పోటీలలోమ ఊడ పర్యాయాలు స్వర్ణ పపతకాలను భారత దేశానికి అందించిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడా రు. విద్యార్థులు కూడా పోరాట స్ఫూర్తిని అలవరచుకుని దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పాలు అందిం చాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ నాగ లక్ష్మి, శ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ సతీష్, డాక్టర్ సుధాకర్, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 5కె రెడ్ రన్

విశాలాంధ్ర-కడప : రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ మరియు జిల్లా క్రీడా శాఖ వారు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని కడప స్థానిక మహావీర్ సర్కిల్ నుండి 5కె రెడ్ రన్ (హెచ్ఐవీ /ఎయిడ్స్), జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు, జిల్లా క్రీడ సంస్థ అధికారి సాయిగ్రేసి, జిల్లా యువజన శాఖ కోఆర్డినేటర్ మణికంఠ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. స్త్రీ, పురుష అభ్యర్థులు జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి దాదాపు 200 మంది పై చిలుకు అభ్యర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము స్థానిక మహావీర్ సర్కిల్ కొత్త కలెక్టరేట్ రోడ్డు నుంచి రిమ్స్ బ్రిడ్జి వరకు యూటర్న్ తీసుకుని మహా వీర్ సర్కిల్ రావడం జరిగినది. ఇందులో 1, 2, 3 అభ్యర్తులను ఎంపిక చేశారు. 9 మందికి ప్రోత్సాహక బహుమతులు కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ యువత హెచ్ఐవీ ఎయిడ్స్ బారిన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోని భవిషత్తుపై దృష్టి సారించామన్నారు. జిల్లా క్రీడ సంస్థ అధికారి సాయిగ్రేసి మాట్లాడుతూ యువత చదువుతో పాటు ఆరోగ్యము పెంపొదించు కోవలసిన బాధ్యత ఉంటుందన్నారు. జిల్లా యువజన శాఖ కోఆర్డినేటర్ మణికంఠ, ఆర్ఆర్‌సి కోఆర్డినేటర్ నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రమ్ కోఆర్డినేటర్ వెంకటరామీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వ్యాయామం పై దృష్టి సారించి ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖా, వైద్య ఆరోగ్య శాఖా సిబ్బంది, జిల్లా క్రీడ శాఖా కోచ్లు 10 మంది పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో నిర్వహించే శాశ్వత అన్నదాన పథకానికి తొండూరు మండలం టి తుమ్మలపల్లి (హైదరాబాద్)కి చెందిన అమ్మిరెడ్డి నాగలక్ష్మి, సిద్దారెడ్డి లు రూ.1,00,116 లు విరాళం ఇచ్చినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. ప్రత్యేక పూజలు చేయించి, దాతలకు స్వామి వారి చిత్రపటం బహూకరించారు.

ఐసీఎల్‌లో పనిభద్రత కల్పించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని చిలమకూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల ఐసీఎల్ సిమెంటు పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికులకు పనిభద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఐసీఎల్ పరిశ్రమలో శాశ్వత ఉద్యోగుల సంఖ్య 400 నుండి 20కి చేరుకున్నప్పటికీ కొత్తగా అవకాశాలు కల్పించకుండా పనిభారాన్ని కాంట్రాక్టు కార్మికులపైనే యాజమాన్యం మోపుతోందని ఆరోపించారు. దీనికి తోడు పనిదినాల సంఖ్యను కుదిస్తూ చివరకు గత నెల రోజులుగా తమకు విధులు అప్పగించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము పిలిచినప్పుడు విధులకు రావాలని యాజమాన్య ప్రతినిధులు చెబుతున్నారని వారు అన్నారు. పరిశ్రమ నిర్మాణ దశలో తక్కువ ధరలకే తాము తమ వ్యవసాయ భూములను అప్పగిం చామని తద్వారా పరిశ్రమలో ఉపాధి లభిస్తుందని ఆశించామని వారు వివరించారు. అయితే అందుకు భిన్నంగా యాజమాన్యం వ్యవహరిస్తూ ప్రశ్నించిన వారిని ఇబ్బందులకు గురిచేస్తూ కేసుల నమోదుకు యత్నిస్తోందని వారు అన్నారు. గత ఇరవై ఏళ్లుగా తాము చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నామని ప్రస్తుతం 30 మంది కాంట్రాక్టు కార్మికులను విధులలోకి తీసుకోవడం లేదని దీంతో తాము ఎలా బతకాలో అర్థం కాని స్థితిలో ఉన్నామని ఆక్రోశం చారు. సమావేశంలో కాంట్రాక్టు కార్మికులు సుబ్బరాయుడు, ఎన్‌విప్రసాద్, కె.మురళీధర్‌రెడ్డి, ఎన్.శివ, వి.రమేష్, ఎస్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, BANDISEELA HANUMAN RAHIM (Old Name) son of Bandisila Gurrappa, Resident of D.No. 3-547, Akkayapalli, Kadapa City, YSR Dist. my Date of Birth is 07-08-1992. hereby declared that I have Changed my date of birth and surname as

BANDISILA HANUMAN RAHIM (New Name)

herwafter call all purpose in future

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు : 08/ఇఇ/ఆర్‌ఐసి/ కెడిపి/ 2023-24 తేది: 29-08-2023

వైఎస్ఆర్ జిల్లా యందు 326.78 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 14 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 01.09.2023 టెండరు స్వీకరణకు చివరి తేది: 06.09.2023 మ॥ 3.30 గంటల వరకు .

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వహక ఇంజనీర్, కడప డివిజన్, కడప

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

తెలుగు భాషకు వెలుగు ప్రతీక గిడుగు రామ్మూర్తి: జేసీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:వ్యవహారిక తెలుగు భాషకు వెలుగు ప్రతీక గిడుగు రామ్మూర్తి అని జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కొనియాడారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి కలెక్టరేట్ లో గిడుగు రామ్మూర్తి జయంతి పురస్కరించుకుని గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగురామ్మూర్తి అన్నారు.తెలుగు భాషకు తొలి అడుగు గిడుగు రామ్మూర్తి అన్నారు. తెలుగు భాష ఉన్నంతవరకు గిడుగు రామ్మూర్తి చిరస్మరణీయునిగా ఉంటారన్నారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసిన రామ్మూర్తి పంతులు గారు తెలుగుభాషా సంస్కర్తల్లో అగ్రగణ్యులుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, పర్యాటక శాఖ జిల్లా అధికారి నాగభూషణం, సమాచార శాఖ డిఐపిఆర్ ఓ భరత్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది నివాళులు అర్పించారు.

పూలికుంట గడప గడపలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గాలివీడు:మండలంలోని పూలికుంట గ్రామంలో మంగళవారం గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.వడ్డేపల్లె, బండమీద పల్లె, గుంటికాడపల్లె, రెడ్డివారిపల్లె, పూలి కుంట హరిజన,మంగళ పల్లె, ఈడిగ పల్లెల్లో ఇల్లిళ్లూ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్ ఇచ్చిన హామీలను తొంభై తొమ్మిది శాతానికి పైగా అమలుచేయడంతో ప్రతి ఇంటా సంక్షేమ బావుటా ఎగురుతోందన్నారు. సంక్షేమాభివృద్ధిలో సీఎం జగన్ సరికొత్త అడుగులు వేస్తున్నారన్నారు. అనంతరం మంగళపల్లెలో రూ.7 లక్షల నిధులుతో పూర్తి చేసిన త్రాగునీటి పథకాన్ని స్థానిక నాయకులుతో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కుర్మయగారి రమేష్ రెడ్డి,వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మ అమరనాథ్ రెడ్డి, ఎంపిటిసి గడ్డం చంద్ర ప్రకాష్ రెడ్డి, సర్పంచ్‌లు ఉమాపతి రెడ్డి, దేరంగుల నారాయణ,ఉమా ప్రభాకర్, జానకిరామంజులు రెడ్డి, కామసాని కేశవ రెడ్డి,ఉప సర్పంచ్ మన్సూర్ బాష, సచివాలయ కన్వీనర్ పూలికుంట హరినాథ రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ మహదేవ రెడ్డి,ఆరవ జనార్దన్ రెడ్డి, ఎంపిటిసిలు చిన్న రెడ్డి, అమానుల్లా,వైసీపీ నాయకులు మద్దిరాల భానుమూర్తి రెడ్డి, సచివాలయ స్థల దాత షాదీక్, మాజీ కోఆప్షన్ బావఫక్రుద్దీన్, సచివాలయ కన్వీనర్ నిజామొద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు నివాసస్థలాలు కేటాయించండి సిపిఐ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డులో దాదాపు 14 నెలల క్రితం నిరుపేదలైన ముస్లిం మహిళలు జగనన్న నివాస స్థలాల మంజూరు కొరకు అప్లై చేసుకుని సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికే జానాడు జాగా చూపించలేదని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీ అర్బన్ పరిధిలో 800 మంది రూరల్ పరిధిలో 400 మంది నివాస స్థలాల కోసం అప్లై చేసుకున్నప్పటికీ ఏ ఒక్కరికి కూడా సంవత్సరాలు గడుస్తున్నా జానడు జాగా చూపించలేదని పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు పథకాలు అందిస్తున్నామని గొప్పలు చెప్తున్నా ఇప్పటికి కటిక పేదరికంలో నివాస స్థలాలు లేక వందలాది మంది నిరుపేదలు గూడు కోసం ఎదురుచూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు నివాసాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నారాయణ స్కూల్లో ఘనంగా మాతృభాష దినోత్సవం

విశాలాంధ్ర - రాయచోటి క్రైమ్ : రాయచోటి పట్టణంలోని బోస్ నగర్ లో గల నారాయణ స్కూల్లో మంగళవారం ఘనంగా మాతృభాషా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 29న గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదిన వేడుకలు అనుసరించుకొని మాతృభాష దినోత్సవాన్ని నారాయణ స్కూల్లో నిర్వహించామని ప్రిన్సిపాల్ ఖాదర్ వలీ తెలిపారు. తెలుగు భాష కోసం ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఖాదర్ వల్లి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ని భాషలు నేర్చుకున్న తెలుగు భాషను విస్మరించ వద్దన్నారు అన్ని భాషల్లో కెల్లా తెలుగు భాష లెస్స అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేషధారణలో కొన్ని నాటకాలు వేసి విద్యార్థిని విద్యార్థులను అలంకరించారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ కోఆర్డినేటర్ సంపత్ ఏడి యువరాజ్, ఏవో నరసింహులు, వైస్ ప్రిన్సిపాల్ సుగుణ వేణి నందిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీలేరు సర్పంచ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పంచాయతీ యువ సర్పంచ్ హబీబ్ భాషా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పంచాయతీ కార్యాలయంలోని ఆవరణలో వైసిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పంచాయితీ అధికారులు సిబ్బంది, కార్మికులు సంయుక్తంగా పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా జన్మదిన వేడుకులకు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ జన్మదిన వేడుకలు, తను రాజకీయంగా ఎదుగుదలకు కారణమైన పెద్దిరెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. పీలేరు పంచాయతీ అభివృద్ధి కొరకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి అలాగే పీలేరు పట్టణంలోని ఎంపీపీలు,జడ్పిటిసి ఎంపిటిసిలు, వార్డు సభ్యులు వైయస్సార్సీపీ శ్రేణులు నాయకులు సంయుక్తంగా సహకరించినందువల్లే పంచాయతీ అభివృద్ధి ప్రగతి పథంలో నడుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం పీలేరు యువ సర్పంచ్ పేరుపేరునా ప్రతి ఒక్కరినిఆప్యాయంగా పలకరించారు.

ఘనంగా ఆదర్శ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం గిడుగు రామమూర్తి జయంతి పురస్కరించుకొని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పుట్టినరోజు సందర్భంగా సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు చూడ ముచ్చటగా కనిపించారని అన్నారు.ప్రతి ఒక్కరూ తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ప్రిన్సిపాల్ వివరించారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయుడు అప్పట్లోనే తెలుగు భాష గొప్పదనాన్ని వివరించారని ఆమె అన్నారు. మాతృభాష పట్ల నిర్లక్ష్యం వహించరాదని విద్యార్థిని విద్యార్థులు ఆమె సూచించారు. అనంతరం మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా క్రీడా వారోత్సవాలను ఎన్ సీ సి వారి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామలాదేవి. ఎన్సిసి ఇన్చార్జి చిన్న రెడ్డప్ప. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాము కాటుతో రైతుకు అస్వస్థత

విశాలాంధ్ర-మదనపల్లి: పాము కాటేసి ఓ యువ రైతు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన మంగళవారం రాత్రి తంబళ్లపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధితుని కుటుంబీకుల కథనం మేరకు.. మండలంలోని ఏటిగడ్డపల్లెకు చెందిన వెంకటరమణ కొడుకు యువరైతు వి శివకృష్ణ (36) పొలం వద్దకు వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి వస్తుండగా దారిలో పాము కాలిపై కాటేసి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు గమనించి బాధితున్ని వెంటనే తంబళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు. చికిత్సలు తీసుకున్న శివకృష్ణ పరిస్థితి విషమించడంతో వెంటనే మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో ప్రణాపాయం తప్పి కోలుకుటుంటున్నాడు.

మంగంపేట బైరటిస్ ప్రాజెక్టుకు భూసేకరణ వేగవంతం చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:మంగంపేట బైరటిస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగంపేట బైరటిస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన మంగంపేట బైరటిస్ ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ కు ఎన్ని కోట్లు ఖర్చు చేశారు ఇప్పటి వరకు నష్ట పరిహారం ఎంత ఇచ్చారు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టు పరిధిలో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ అండ్ ఆర్ క్లైయిమ్స్ త్వరగా క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భూసేకరణకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని ఏపీఎండిసి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గూగుల్ మ్యాప్ ద్వారా మంగంపేట వెరైటీస్ ప్రాజెక్టు పరిధిలోని భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్డీవో రామకృష్ణారెడ్డి, ఏపీఎండిసి అధికారులు, ఓబులవారిపల్లి తహసీల్దార్ పీరుమున్నీ, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పగడ్బందీగా నిర్వహించాలి:డిఆర్వో

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఓటర్ల జాబితా ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా డిఆర్వో సత్యనారాయణ రావు పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లిలోని 15, 20 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి ఓటర్ల లిస్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020, 21 సంవత్సరంలో రెండు ప్రాంతాల్లో ఓటు ఉన్న వారిని తొలగించి ఒక ప్రాంతంలో నియమించాలన్నారు. అలాగే మృతి చెందిన వారి పేర్లు తొలగించి కొత్త వారి పేర్లు నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగంచేసుకోవాలన్నారు. అలాగే ఓటర్ల జాబితా ప్రక్రియలో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ లిస్టు జాబితా ప్రక్రియను పరిశీలించాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ వద్దల బిఎల్వోలు పగడ్బందీగా జాబితాను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న, ఆర్ఐ సమ్మత్ ఖాన్, వీఆర్వోలు వెంకోజీ, బిఎల్వోలు పాల్గొన్నారు.

వ్యావహారిక భాషోద్యమ పిడుగు గిడుగు: ప్రిన్సిపాల్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వ్యావహారిక భాషోద్యమ గిడుగు రామమూర్తి పిడుగు అని అన్నారు. తెలుగు ప్రజలు స్మరించదగ్గ ప్రథమ స్మరణీయుడు గిడుగు రామమూర్తి అని ప్రిన్సిపాల్ వై.నాగరాజునాయుడు కొనియాడారు. మంగళవారం తెలుగుభాష దినోత్సవం సందర్భంగా కె.బుడుగుంటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక విజ్ఞాన వ్యాప్తికి వచన రచనకు కావ్యభాష పనికిరాదనీ సామాన్య జనానికి అర్థమయ్యే సమకాలీన శిష్ట వ్యావహారికం లో ఉండాలని ఆనాటి సాంప్రదాయిక పండితులతో యుద్ధం చేసి ఆధునిక ప్రమాణ భాషను ప్రతిష్టించ టానికి మార్గదర్శకుడైనారన్నారు. ఐక్యుఎసి సమన్వయకర్త జి.దయానందం మాట్లాడుతూ తెలుగుభాష గొప్పదని దానిని పరిరక్షించాల్సిన ప్రధాన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. తెలుగు ఉపన్యాసకులు దాసరి మోషే మాట్లాడుతూ ప్రజాధరణ పొందిన నిఘంటువులను సిద్ధం చేశారన్నారు. తెలుగు అధికార భాషగా, పరిపాలన భాషగా కీర్తికెక్కిందన్నారు. గిడుగు రామమూర్తి పంతులు వ్యవహారిక భాష అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తెలుగుభాష వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు ప్రిన్సిపాల్ చేతులమీదుగా విలువైన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్లు జి.రమేష్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సుబ్రమణ్యంరాజు, ఆర్ఆర్ సి సమన్వయకర్త ఇ.ప్రేమలత, శివయ్య, జి.శ్రీనివాసులు, డి.వెంకటేశ్వర్లు, జి.సురేంద్ర, వెంకటరమణ, జిఎస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఎ.శ్రావణి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వియస్ఎన్ సిద్ధార్థ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: గిడుగు రామమూర్తి పంతులు జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని తెలుగు భాషా సమితి సారధ్యంలో వియస్ఎన్ సిద్ధార్థా పాఠశాల వ్యవస్థాపకుడు వడ్లమూడి శ్రీనివాసుల నాయుడి కానుకగా వి.యస్.ఎన్. సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత్రి మాధవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయం విద్యార్థులలచేత ఊరేగింపు మధ్యాహ్నం ప్రముఖ కవులచే సమావేశం మరియు విద్యార్థులచేత సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగుభాషా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగాయి. ఈసమావేశములో ముఖ్య అతిధులు చలంకోట బురుజు మునస్వామి మాట్లాడుతూ తెలుగు భాషా పుట్టుక మరియు తెలుగుభాషా గొప్పతనం గురించి విదేశీయులు సైతం పొగడారని, తెలుగు భాషా పూర్వాపరాలను తెలియచేస్తూ తెలుగు ఆచార సంప్రదాయాలను తెలుగు ప్రాముఖ్యతను వివరించారు. సాకం నాగరాజ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు ప్రజలకు ప్రాతఃస్మరణీయుడుగా దేశకాల పరిస్థితికనుగుణంగా తెలుగు భాషా వికాసానికి కృషి చేసి తెలుగు కనుమరుగు కాకుండా కాపాడుకోవడం తెలుగు ప్రజల కర్తవ్యమని గిడుగు రామమూర్తి ఆశించారనియన్నారు.ప్రముఖ విద్వాన్ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాషా సరళంగా మాట్లాడడానికి కృషిచేసిన గిడుగు రామ్మూర్తి గొప్ప మహిమహానుభావుడని, తెలుగు కవులు వారి సర్వే సాహిత్యాన్ని వినిపించారు. ఈ తెలుగుకార్యక్రమంలో రత్నాకరం రెడ్డి శేఖర్ రాజు,సరస్వతి శ్రీరాములు రాజు, జలకనూరి మురళీధర్ రాజు తెలగుపద్యాలతో తెలుగు విశిష్టతను వివరించారు. మరియు శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జున రెడ్డి, యోగాపి మాస్టర్ వి ఎస్ లక్ష్మీ, రాయల లక్ష్మి సుధాకర్ (అడ్వొకెట్)తెలుగు ఉపాధ్యా యులు చలపతినాయుడు, సురేంద్ర,బాబూ నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

మా భూములు మాకే పంచాలి

తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డికి బాధితుల వినతి

విశాలాంధ్ర - రాజంపేట: ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 15 సంవత్సరాలు పాటు తమ ఆధీనంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు భూమిలేని నిరుపేద దళితులను గుర్తించి పోలీ రెవెన్యూ డివిజన్ లోని సీతారా మపురం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి కొప్పు వారి పల్లి దళి తులు ఇవ్వాలని కోరుతూ మంగళవారం తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డిని 50 మంది భూమిలేని దళితులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పంచాయతీలో సర్వేనెంబర్ 1402,1433 లో ఉన్నటువంటి 40 ఎకరాలకు పైగా ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు అసైన్మెంట్ కమిటీ ద్వారా అధికారాన్ని అడ్డం పెట్టుకుని అగ్రవర్ణాల వారికి ఇతర ప్రాంతాల వారికి ఇవ్వడం వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా ఇన్చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిష, సబ్ కలెక్టర్ రామకృష్ణారెడ్డి దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగింద న్నారు. అనంతరం తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ సీతారామపురం పంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని నిరుపేద దళితులకే ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు, కొప్పు వారి పల్లిగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీఎం జగన్ ఆశయాన్ని సఫలం చేయాలి

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

విశాలాంధ్ర-పీలేరు: యువత ఉజ్వల భవిష్యత్తు కోసం పరితపిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాన్ని సఫలం చేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ, నిరుపేద యువతకు ఉచితంగా కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందులో భాగంగానే స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఉర్దూ అకాడమీ ఎంఓయు ను చేసుకొని ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు , శిక్షణ తీసుకున్న వారికి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీలు సంయుక్తంగా సర్టిఫికెట్లను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా త్వరలో ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రాలకు ల్యాబ్ టాబ్ లు ఇవ్వనున్నట్లు, వీటి ఆధారంగా మరింత మెరుగైన పద్ధతిలో శిక్షణా కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి, యువత ఉజ్వల భవిష్యత్తుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, ఆయా శాఖల సిబ్బంది సమర్థవంతంగా విధులను నిర్వర్తించినప్పుడే ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్యాలు, ఆశయాలు నెరవేరుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు ఎం. ఆబిద్ హుస్సేన్, జాహెద్ హుస్సేన్, కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఇన్చార్జి ఫైరోజ్ అలీ ఖాన్, సిబ్బంది ఫైరోజ్ పాల్గొన్నారు.

తపశ్య స్కూల్‌లో తెలుగుభాష దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు :-స్థానిక జెవిఆర్ నగర్ సదుం రోడ్డు నందు గల తపశ్య ఇంటర్ నేషనల్ స్కూల్ నందు తెలుగు భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు తెలుగు భాష అభివృద్ధికి పాటుపడిన శ్రీ గిడుగు - వెంకట రామమూర్తి పంతులు వేషం ధరించి ఆయన తెలుగుభాషను గ్రాంధికం నుండి ఎలా సరళీకరించారు అనే అంశాలను చక్కగా ఉపాధ్యాయుల సహకారంతో వివరించారు. అలాగే తెలుగు అభివృద్ధికి కృషి చేసిన శ్రీకృష్ణదేవ రాయులు, అష్టదిగ్గజ కవులు, తెలుగు తల్లి వేషాలు ధరించి పిల్లలు చూపరులను అబ్బుర పరిచారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మెన్ వసంతు శ్రీపతి రెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో ఇంగ్లీష్ మీడియం అయినప్పటికి మన మాతృభాష మన ప్రత్యేక శ్రద్ధ పెట్టి తెలుగు అభివృద్ధికి పిల్లలలో తెలుగుపట్ల ఆసక్తి పెంచటానికి ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు జరుపుతుంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం.జలకనూరి -శ్రీధర్ మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

తెలుగు భాష ను ఆరాధ్య దైవంగా భావించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : దేశభాష లందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవ రాయలు స్ఫూర్తితో తెలుగు భాషను మనం ఆరాధ్య భావించాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. గిడుగు వెంకట రామమూర్తి జన్మదినం పురస్కరించుకొని మంగళవారం ఏపీ మోడల్ స్కూల్ లో తెలుగుభాష దినోత్సవం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గిడుగుకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆవరణలో విద్యార్థులచే గిడుగు అన్న తెలుగు అక్షర రూపంలో విద్యార్థులను కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ పరభాష కన్నా మాతృభాష మిన్న అన్న నేపథ్యం ప్రతి ఒక్కరు తెలుగు భాషను స్పష్టంగా నేర్చుకొవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, అధ్యాపకులు నిత్య పూజయ్య, సుధాకర్, సుజాతమ్మ, నాగయ్య, శ్రీకళ, సుజాతమ్మ, జమ్రుద్వేగం, ఉపాధ్యాయులు ప్రసాద్, అరుణకుమారి, భారతి, సుమియా రాజేశ్వరి, సుధీర్ కుమార్, రసూల్, ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట: అమ్మ ప్రేమలా కమ్మనైనది తెలుగు భాష అని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో ఉమ్మడి జిల్లా ఏజీఎం రమణయ్య ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు కవి గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలను ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, తెలుగు ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, నాగలక్ష్మి, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు గిడుగు రామమూర్తి

విశాలాంధ్ర -రామసముద్రం: అందరికీ ఆదర్శ ప్రాయుడు స్వర్గీయ గిడుగు రామమూర్తి అని రామసముద్రం క్లస్టర్ సెక్రటరీ మరియు తూర్పు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత తెలిపారు తెలుగు భాషా దినోత్సవం గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక తూర్పు పాఠశాలలో తెలుగు తల్లి చిత్రపటానికి అలాగే గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. తెలుగు భాషకు తెలుగు జాతికి గిడుగు రామమూర్తి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ తల్లి భాష తెలుగు భాష గొప్పదని కొనియాడారు. మాతృభాషకు ప్రతి ఒక్కరూ విలువనిచ్చి తమ పిల్లలకు మాతృభాషపై అవగాహన కల్పించాలన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి రెడ్డెమ్మ జ్యోతిబీబీ పాల్గొన్నారు.

తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు:ఎంఈవో

విశాలాంధ్ర-గాలివీడు: తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి అని మండల విద్యాధికారి పిల్లి నాగరాజు పేర్కొన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి 160 వ జయంతి వేడుకలు,ధ్యాన్ చంద్ క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రాంథిక భాషలో వున్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చిన మహనీయులు గిడుగు రామ్మూర్తి అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషులు,సంఘసంస్కర్త,హేతువాది గిడుగు అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం క్రీడల్లో ధ్యాన్ చంద్ అందించిన సేవలను గుర్తు కుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహిద్దీన్, ఉపాధ్యాయులు శివనాయక్, రవి, మహబూబ్ బాషా, గంగరాజు, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాష ఉన్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు కితాబు

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్: పట్టణంలోని స్థానిక శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరెస్పాండెంట్ నిర్మల్ కుమార్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 'అమ్మప్రేమ కంటే తెలుగు భాష గొప్పదని' సూచించడం జరిగింది. అనంతరం కళాశాల కరస్పాండెంట్ నిర్మల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషను ప్రతి ఒక్కరు పరిరక్షించుకోవాలని, తెలుగు భాష ఉన్నతికి కృషి చేయాలని తద్వారా ప్రపంచ భాషలన్నింటిలో తెలుగు భాష ఖ్యాతిని ఇనుమడింప చేయాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ఇకపోతే గిడుగు రామమూర్తి తెలుగు భాష అభ్యున్నతికి అవిరాళ కృషి చేశారని కొనియా డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్,ధనుంజయ రెడ్డి,ఆర్ట్స్ విభాగాధిపతి నరసింహులు,తెలుగు అధ్యాపకులు రామ్మూర్తి మరియు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకుదు మృతి

విశాలాంధ్ర -రామసముద్రం: మండలంలోని ఎదవ నెల్లూరు పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మన్న మృతి చెందినట్లు ఆ పార్టీ నాయకుడు కృష్ణం రాజు యాదవ్ తెలిపారు. మంగళవారం లక్ష్మన్న మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీకి లక్ష్మణ మృతి తీరని లోటు అని తెలిపారు మాజీ జెడ్పిటిసి శివశంకర్ రాజేష్ బిసిసెల్ నాయకులు వెంకటరమణ చెంగా రెడ్డి లక్ష్మన్న మృతికి సానుభూతి తెలియపరిచారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - రామాపురం : నేటి నుంచి రెండు రోజు లపాటు రామాపురం మండలం నల్లగుట్టపల్లె గ్రామ పరిధిలో గడపగడప కార్యక్రమం నిర్వహించబడుతుందని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి నల్లగుట్ట పల్లి గ్రామ సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డిలు తెలిపారు. నల్లగుట్టపల్లి గ్రామంలోని ఉదయం 6 గంటల నుండి కర్ణపు వానపల్లి పాత రామపురం కొత్తపల్లి బీసీ కాలనీ హరిజనవాడ రాచపల్లి తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వంలో ఉన్న కార్యక్రమంలో రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైసిపి కార్యకర్తలు అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన తెలిపారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - వీరబల్లి : మండలంలోని పెద్ది వీడు పంచాయతీ మాదిగ పల్లి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని 31 మంది విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలు,బుక్స్, బట్టలు, డిక్షనరీ, పెన్నులు, ఎన్సిల్ లను మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు చేతుల మీదుగా ఎన్నారై దాత కళ్యాణ్ రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుంటే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదుగుతారన్నారు. దాతలు ముందుకు వచ్చి పాఠశాలకు సహాయం చేయడం శుభ పరిణామం అని నేటిదాత కళ్యాణ్ రాజును, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం దాత కళ్యాణ్ రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు కాళీ సమయంలో కొంత సమయాన్ని కేటాయించి సామాజిక సేవ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉపాధ్యాయులు ఎంఈఓ రామకృష్ణుడును, దాత కళ్యాణ్ రాజులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతి, విశాలి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అవార్డ్స్ ప్రధానం

విశాలాంధ్ర-రాయచోటి:జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాయచోటి గర్ల్స్ హై స్కూల్ లో మంగళవారం సంబేపల్లి మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్ షామీర్ భాష కు ఉప విద్యాశాఖ అధికారి వరలక్ష్మి ఆర్ఐపిడి భానుమూర్తి రాజు అవార్డ్స్ అందజేశారు. ఈ సంవత్సరం స్కూలు ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు కు సంబేపల్లె ఆదర్శ పాఠశాల జిల్లాలో మూడవ స్థానం కుఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో మా పాఠశాల విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించారనీ తెలిపారు. దీంతోపాటు అనేక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందులకు ఈ పురస్కారం దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె.షామీర్ బాషాను ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,పాఠశాలసిబ్బంది విద్యార్థులు అభినందించారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-రాయచోటి:గిడుగు వెంకటరామమూర్తి గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకా బాషలోనికి తెచ్చిన మహా మేధావి అని ప్రధాన ఉపాధ్యాయులు నిర్మలా దేవి అన్నారు. మంగళవారం స్థానిక డైట్ ప్రభుత్వ ఉన్నాత పాఠశాల గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు లోకేశ్వర రెడ్డి, శ్రీనివాసులు, శివ పార్వతి అధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన తెలుగు భాషకు, భారతదేశం కోసం చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు గిడుగు వెంకట రామమూర్తి జరిపిన తెలుగు భాష ఉద్యమం వల్ల చదువు అందరికి అందుబాటులోకి వచ్చిందన్నారు.తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు అని అన్నారు.తెలుగు ఉపాద్యయుని శివ పార్వతి మాట్లాడుతూ ఈ మహనీయుని పుట్టిన రోజు తెలుగు భాషాదినోత్సవం గా జరుపుకోవడం మన అద్రుష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక జిల్లా యూత్ కన్వీనర్ గా వినయ్ కుమార్

విశాలాంధ్ర-రాయచోటి:జన విజ్ఞాన వేదిక అన్నమయ్య జిల్లా రెండో మహాసభలో యూత్ కన్వీనర్ గా వినయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నట్టు జన విజ్ఞానం వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా యూత్ కన్వీనర్ గా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని సైన్స్ కి ఉపయోగపడే అవగాహన సదస్సులు, యువతలో చైతన్య పరిచే కార్యక్రమాలు, సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్పో మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలతో నూతన కార్యచరణ తో పూర్తిస్థాయిలో కార్యక్రమాలు చేస్తామని తెలిపారు . తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటి సంక్షేమ వసతి గృహాలలో గురుకులాల్లో,కేజీబివిలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న మెస్,కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని,పెరిగిన ధరల కనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జిలు పెంచాలని కోరుతూ పిడియస్ యు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటిలో మాసాపేట సర్కిల్ ప్రాంతంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా వున్నాయిని, ప్రధానంగా పెండింగ్ లో ఉన్న కాస్మోటిక్,మెస్ చార్జీలు విడుదల కాకపోవడంతో వసతి గృహ అధికారులు మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్రాగునీరు, మరుగుదొడ్లు లేక ఆరుబయటకు వెళ్లి విద్యార్థులు మృత్యువాత పడిన సంఘటనలు అనేకం జరిగాయిని,పలు వసతి గృహాలు శిథిలస్థితికి చేరి పెచ్చులుడి విద్యార్థుల పై పడుతున్నాయని ఇరికిరుకు గదుల్లో కిటికీలకు, బాత్రూమ్ లకు తలుపులు లేక ఫ్యాన్లు, లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాడు నేడు పేరుతో వసతి గృహాలు అభివృద్ధి చేస్తామని చెప్పినా ఆచరణలో ఎండమావి గానే మిగిలిందన్నారు. గురుకులాల్లో ఇటీవల అన్నమయ్య జిల్లాలో దేవపట్ల, మదనపల్లె,రామాపురం వరుసగా అనేక ఘటనలు జరుగుతున్న అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్నారు.మరోవైపు అన్నమయ్య జిల్లా ప్రారంభమైనప్పుడు నుండి జిల్లా ఎస్సీ సంక్షేమ మరియు సాధికారత అధికారిగా జాకీర్ హుస్సేన్ బాధితుల చేపట్టినప్పుడు నుండి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు పట్టణ నాయకులు గణేష్ రెడ్డి, శేషాద్రి,తిరుమల కుమార్,గోపాల్ రెడ్డి,లోకేష్, నరసింహ, భాను, సాయికుమార్, గోపాల్, చిన్నరెడ్డి, బాలచందర్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషను కాపాడుకోవాలి: బిజెపి నాయకులు

విశాలాంధ్ర -రాజంపేట:తెలుగు భాష తీయదనాన్ని ఆస్వాదించే వారికి తెలుగు భాష అమ్మ ప్రేమలా కమ్మగా ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాజంపేట పార్లమెంటు కన్వీనర్ సాయి లోకేష్ తెలియజేశారు. మాతృ భాష దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగోతు రమేష్ నాయుడు, సాయి లోకేష్ లు పాల్గొని తెలుగు భాషా పండితులు, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారిరువురు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మాతృభాష విశిష్టతను వివరించారు .మాతృ భాషలో పట్టు సాధించినవారు విశేష ప్రతిభావంతులుగా ఉంటూ అన్ని రంగాలలోనూ రాణించగలుగుతారని తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం గురించి వివరిస్తూ ఒలంపిక్ క్రీడలలో మూడు సార్లు హాకీ లో మూడు స్వర్ణ పథకాలు సాధించిన హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. హాకీ ద్వారా దేశ ప్రతిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ధ్యాన్ చంద్ కు దక్కుతుందని తెలిపారు. విద్యార్థులు ఆయన స్ఫూర్తితో రాణించాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ 5 వేలు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, బిజెపి నాయకులు షబ్బీర్ అహ్మద్, బిజెపి నాయకులు శ్రీనివాసులు, తెలుగు ఉపాధ్యాయులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు: ప్రిన్సిపాల్

శ్రీ చైతన్యలో అట్టహాసంగా స్పోర్ట్స్ డే వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం సందర్భంగా భువనగిరి పల్లి ఆర్చి వద్ద ఉన్నటువంటి శ్రీ చైతన్య లో ఉమ్మడి జిల్లా ఏజీఎం రమణయ్య ఆధ్వర్యంలో అట్టహాసంగా స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ జయంతిని గత కొన్నేళ్లుగా ప్రతి ఏడాది ఆగస్ట్ 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకోవడం ఓ ఆనవాయితీగా వస్తుందన్నారు.ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పతకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు అన్నారు. క్రికెట్ కు అంతగా వైభవం లేని రోజుల్లో హాకీ క్రీడ ద్వారా ఇండియా పేరుప్రతిష్టల్ని అంతర్జాతీయంగా చాటిచెప్పారన్నారు. మన దేశంలో హాకీ క్రీడకు ఆద్యుడిగా ధ్యాన్‌చంద్ ను అభివర్ణిస్తుంటారు అన్నారు. 1928,1932, 1936 ధ్యాన్ చంద్ సారథ్యంలో ఇండియా హాకీ జట్టు ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్స్ దక్కించుకున్నదన్నారు.మెరుపు వేగంతో గోల్స్ చేయడం ధ్యాన్‌చంద్ ప్రత్యేకత. తన ఫుట్ వర్క్ తో ఎదుటి ఆటగాళ్లను సులభంగా బోల్తా కొట్టించేవాడు అన్నారు. హాకీ క్రీడతో పాటు ఆర్మీ అధికారిగా అతడు దేశానికి చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం పలు అవార్డులతో సత్కరించిందన్నారు. అతడి జయంతి రోజును 2012లో జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కలిసిన పాలగిరి

విశాలాంధ్ర - రాయచోటి క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా రాష్ట్ర మేధావుల కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్ శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. డాక్టర్ శ్రీనివాస్ రాజును ఉద్దేశించి మంగళవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త మరియు బిజెపి నాయకులు కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మోడీ పథకాల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలాజీ యాదవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తేదేపా నాయకునికి సన్మానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, నేలటూరు టీడీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వివేకానందరెడ్డి మైదుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌ను తన నివాసంలో పూలమాలలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే 2024ఎన్నికల్లో టీడీపీని మైదుకూరు నియోజికవర్గంలో విజయకేతనం ఎగురవేయాలని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, గ్రామాలలో బూత్ కమిటీల నుండి మండల స్థాయి కమిటీల వరకు అందరు పనిచేసి పుట్టా విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లెపల్లె సర్పంచ్ భర్త, యువనాయకులు చిలమల నారాయణయాదవ్, తోట్లపల్లె టీడీపీ నాయకులు నరసింహారెడ్డి, గొడ్లవీడు మాజీ సర్పంచ్ జయరామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సుధాకర్, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాపై టీడీపీ నాయకుల ధ్వజం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అక్రమ ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాపై టీడీపీ నియోజవర్గ ఇన్చార్జ్ అమీర్ బాబు ఆధ్వర్యంలో కడప నగరంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా, నిరసన కార్యక్రమం చేసి అనంతరం తాహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం అందజేసిన వారిలో అమీర్‌బాబుతో పాటు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిలు బాలిశెట్టి హరి ప్రసాద్, సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి, కడప నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండ రెడ్డి, సీనియర్ నాయకులు అలంకాన్ పల్లె లక్ష్మీ రెడ్డి, జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాస్ హరిలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సైకో జగన్మోహన్ రెడ్డి తనకు ఇష్టం వచ్చినట్టు ఇసుక రేటును పెంచి భవన కార్మికుల పనులు లేక అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసి వారి కుటుంబాలు రోడ్లపాలు చేశాడన్నారు. వైసీపీ నాయకులు ఒక ట్రాక్టర్, ఒక టిప్పర్‌కు పర్మిషన్ తీసుకొని పది ట్రాక్టర్లు పది టిప్పర్లు పెట్టి ఇష్టమొచ్చినట్టు ఇసుకను మట్టిని అమ్ముకొని డబ్బులు దండుకుంటున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఇసుకను రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు చూస్తే ఒక ట్రాక్టర్ 5000 ఒక టిప్పర్ 20000 అని చెప్పి ఈ వైసీపీ చెందిన నాయకులు ఇసుకను ఇష్టం వచ్చినట్టు అమ్ముకుంటున్నారన్నారు. అనంతరం ఇసుక మాఫియా, మట్టి మాఫియా, మైనింగ్ విషయాలపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో, మరియు రిమ్స్ పోలీస్ స్టేషన్లోలోని, ఉన్నత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చి విరందరిపై విచారించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. లేదంటే మళ్లీ భవిష్యత్తులో టీడీపీ ఉధృతంగా ధర్నాలు, నిరసనలు, పెద్ద ఎత్తున చేయడం జరుగుతుందని అమీర్‌బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర వాణిజ్య ప్రధాన కార్యదర్శి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ బుర్రి రెడ్డయ్య యాదవ్, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి జియావుద్దీన్, డివిజన్ ఇన్చార్జులు పుట్టబోయిన శ్రీనివాసులు, పఠాన్ ఖాజా పీర్, భరత్ కుమార్, ఆదిల్, ఆరిఫ్, మేకల విజయలక్ష్మి, రెహ్మాన్, బిట్టా శ్రీధర్, మహ్మద్, గాజులపల్లె రాఘవ, షేక్ యునస్‌భాష, బండి జయ శేఖర్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రామరాజు పల్లె సుధాకర్ యాదవ్, కడప నగర మాజీ అధ్యక్షుడు జిలాని భాష, బెస్త సాధికారిక రాష్ట్ర కార్యదర్శి యాటగిరి రాంప్రసాద్, 5వ డివిజన్ సీనియర్ నాయకులు సురేష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నబి కోట శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు, మేకల దేవా, తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకులు స్వర్ణలత, నిర్మల, ఘట్టం శ్రీదేవి నాయుడు, కడప జిల్లా క్రిస్టియన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, 3 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు, బుకారి, కడప జిల్లా బీసీ సెల్ నాదెళ్ల దస్తగిరి పాల్గొన్నారు.

సంచార జాతర స్వతంత్ర్యదినోత్సవం

మహాసభను విజయవంతం చేయండి

కడప జిల్లా అధ్యక్షులు కత్తి విజయ్‌కుమార్

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ఈనెల 31వ తేదిన భారతదేశ విముక్తి సంచారజాతుల స్వతంత్ర్య దినోత్సవ మహాసభ సంచార జాతుల కార్పొరేషన్ చైర్మెన్ మరియు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న అధ్యక్షతన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం జాంపేట ఆనంద రెసిడెన్సియల్ హాల్లో జరుగుతుందని కడప జిల్లా అధ్యక్షులు కత్తి విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సంధర్బంగా ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 31వ తేదిన మహాసభను విజయవంతం చేయాలని, ఈ సభ ముఖ్య ఉద్దేశం ఎస్సీ, ఎస్టీ, బీసీ జాబితాలో ఉన్న సంచార విముక్తి జాతులకు ఆయా జాబితాలకు వచ్చే రిజర్వేషన్ ఫలాలు ఈ సామాజిక వర్గాలకు అందటం లేదు కాబట్టి 2008 బాలకృష్ణ రేణుకే కమీషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సంచారజాతులను రాజ్యాంగంలో చేరుస్తూ 10శాతం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని మన రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు మరియు రాజ్యసభ సభ్యులు పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా పార్లమెంట్ సభ్యులకు, రాజ్యసభ సభ్యులకు కోరడం జరుగుతుంది కాబట్టి ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంచారజాతుల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తప్పక ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ దైవీకరణ అలవరచుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణ పరమాత్ముడిని ఆదర్శంగా తీసుకుని దైవీకరణ అలవరచుకోవాలని ఆంధ్ర, కర్నాటక అధ్యక్షురాలు బ్రహ్మకుమారీ లీల, ఉపాధ్యక్షురాలు గీతలు పేర్కొన్నారు. పట్టణంలో శ్రీకృష్ణాష్టమి రక్షాబంధన్ సందర్బంగా మంగళవారం బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అందరూ ఆధ్యాత్మిక బంధనం కలిగి ఉండాలన్నారు. భగవంతుడు అందరికీ రక్షగా ఉండాలన్న సంకల్పంతో రక్షాబంధన్‌లు కట్టామని తెలిపారు. ఈ సందర్బంగా నారాయణ పాఠశాల విద్యార్థుల గోపికా అలంకరణలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ సునీత, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ శుభశ్రీ, విశ్రాంత ప్రిన్సిపల్ వెంకటసుబ్బారెడ్డి, బ్రహ్మకుమారీ రాధిక, విశ్రాంత ఎంఈవో శబబురెడ్డి, బికె రాయుడు, నాగరజాట, కృష్ణవేణి, పద్మ, స్నేహితఅమృతహస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి తెలుగుభాష విధ్వంసకుడు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తెలుగుభాష విధ్వంసకుడని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. వేంపల్లెలో మంగళవారం స్వర్గీయ గిడుగు రామ్మూర్తి 160 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగు భాష ఉద్ధరణకు కృషి చేస్తే అందుకు బిన్నంగా జగన్ వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తెలుగుభాష పరిరక్షణకు ఆయన జీవితాంతం కృషి చేశారన్నారు. మధుకరమైన తెలుగును గ్రాంధికం నుంచి వ్యవహారిక భాషలోకి రామ్మూర్తి తీసుకొచ్చారన్నారు. తెలుగును సుందర తెలుగు అని ప్రఖ్యాత కవి సుబ్రమణ్యం కొనియాడిని విషయాన్ని తులసిరెడ్డి గుర్తుచేశారు. ఇటువంటి తెలుగు భాష ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న అసమర్థ నిర్ణయాల వల్ల రాష్ట్రంలో కనిపించకుండా పోవడం దురదృష్టకరమన్నారు. తెలుగు భాషా దినోత్సవం గుర్తుకు తెచ్చుకుని పాఠశాల విద్యను తెలుగు మాధ్యమంలో పునఃప్రవేశం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, శివ, నాగరాజు, నిషార్, అహ్మద్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాతృబాషను విస్మరించరాదు : మున్సిపల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఉపాధి కోసం ఆంగ్లబాషను నేర్చుకున్న మన మాతృబాషకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య మాతృబాష దినోత్సవం సంధర్భంగా పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ గాంధీ పార్క్‌లోని తెలుగుతల్లి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ గిడుగు రామమూర్తి గ్రంధస్థ బాషను వ్యవహార బాషగా మార్చడం వలననే ప్రజలకు చేరువ అయిందని తెలిపారు. వ్యవహార బాష ఉద్యమానికి గిడుగు మూలపురుషుడని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్ల శీను, కాశివరపు వెంకటసుబ్బయ్య, రాజ, ప్రతాప్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సి ఎస్ ఎస్ ఆర్ అండ్ ఎస్ ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఆడిటోరియంలో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవంలు పునస్కరించుకొని ఆ కళాశాలకు చెందిన అధ్యాపకులు క్రీడాకారులు తెలుగు భాష దినోత్సవం మరియు క్రీడ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార మండలి శిక్షకులు మూలె రామముని రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష చాలా ప్రాచీనమైనదిగా, గొప్పదిగా "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" గా "దేశభాషలందు తెలుగు లెస్స"గా ఎంతో వైవిధ్యమైన భాషగా తెలుగు భాష ప్రత్యేకత పొందింది అంతేకాదు మధురమైన, సౌందర్యవంతమైన భాషగా అదేవిధంగా తెలుగు సాహిత్యానికి మాత్రమే సొంతమైన అవధానం అనే ప్రక్రియ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందినదన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సి .అయ్యవారు మరియు ఎస్ .అశోక్ కుమార్ ఎన్ సి సి ఆఫీసర్ ప్రదీప్ కుమార్ రెడ్డి గారు పాల్గొని రామ ముని రెడ్డి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి.అయ్యవారు మాట్లాడుతూ స్పోర్ట్స్ అండ్ క్రీడా లో ప్రతిభ ఉన్న విద్యార్థుల కోసం ప్రిన్సిపాల్ సివి రాజగోపాల్ రెడ్డి ఎంతో ప్రోత్సాహాన్ని అందజేస్తున్నారు. ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున విద్యార్థిని విద్యార్థులు లో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని తెలిపారు ఒక్కసారి ఓటమిపాలయ్యారని నిరాశ చెందకూడదని చదువు ఎంత ముఖ్యమో క్రీడ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు వెలుగు మన గిడుగు రామమూర్తి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరం నందు మంగళవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె గిడుగు రామమూర్తి, భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భాషలన్నింటిలోనూ మధురమైన భాష మన తెలుగు భాష, మన మాతృభాష తెలుగుని ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని కొనియాడారన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన గిడుగు రామమూర్తి 1940, జనవరి 22న కన్ను మూశారు. అక్కిరాజు ఉమాపతిరావు గిడుగు వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ ఇలా అన్నాడు ఆయన స్థిత ప్రజ్ఞుడు, స్థిర సంకల్పుడు, వాజ్మి, మేధానిధి, పండితమౌళి, సాంప్రదాయ పరిరక్షకుడు, అభ్యుదయగామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాషా వైభవాన్ని కాపాడుకుందాం

చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు

విశాలాంధ్ర-బద్వేల్ : తెలుగు భాషా వైభవాన్ని, విశిష్టతను కాపాడుకుందామని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాకాంత్ పిలుపునిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయుడు ఎం.ఉమాకాంత్ మాట్లాడుతూ వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని, మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ప్రపంచ భాషలలోనే అత్యంత గొప్ప భాష మధురమైన భాష తెలుగు భాష అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 6600 భాషలు ఉండగా తెలుగు భాష 16వ స్థానాన్ని ఆక్రమించడం గొప్ప విషయమన్నారు. తెలుగు భాష ఉపాధ్యాయులు మాదన విజయకుమార్ మాట్లాడుతూ గ్రాంథిక భాషగా ఉన్న తెలుగును వ్యవహారిక భాష లోకి మార్చడానికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి ఎనలేనిదన్నారు. తెలుగు భాషా వికాసానికి గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు.భారతదేశంలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అని, ప్రపంచ భాషలలో మాండరిన్ తర్వాత తెలుగు రెండో స్థానంలో ఉన్నదని, తెలుగు భాష వికాసానికి, అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాటుపడాలని ఆయన కోరారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సుబ్రహ్మణ్యం, టి.పెంచలయ్య, టి.వి.సుబ్బారావు, పి.సుబ్బరాయుడు, ఎస్.వరలక్ష్మి, ఎస్.గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కొండూరుకృష్ణారెడ్డి

విశాలాంధ్ర -రామసముద్రం: అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రామసముద్రం మండలానికి చెందిన మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కొండూరు కృష్ణారెడ్డిని పార్టీ అధిష్టానం ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. మొట్టమొదటి సారి రామసముద్రం మండలానికి పార్టీలో సముచిత స్థానం కల్పించినట్లు చెప్పారు . తనకు ఈ అవకాశం కల్పించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి లకు ఈ సందర్బంగా కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి కన్వీనర్ భాస్కర్ గౌడ్ సుబ్బారెడ్డిలు కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. తనకు జిల్లా పదవి రావడంతో బాధ్యతలు మరింత పెరిగాయని కృష్ణారెడ్డి తెలిపారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలను అడ్డుకుంటాం

బీజేపీ మండల అధ్యక్షుడు గొట్లమిట్ల

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని విలువైన ప్రభుత్వ భూముల్లో ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే అడ్డుకుంటామని బీజేపీ మండల అధ్యక్షుడు గొట్లమిట్ల శ్రీనువాసులు పేర్కొన్నారు. మంగళ వారం ఆక్రమిత ప్రభుత్వని ఆయన పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ గాలివీడు గ్రామపరిధిలోని బుట్టిగారిపల్లె వద్ద నల్లగుట్టలో సర్వే నంబర్ 1465 లో కొందరు జేసీబీ యంత్రాలతో చదునుచేసి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఇదే విషయమై స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా పనులను అడ్డుకున్నారన్నారు.భవిష్యత్తులో నల్లగుట్ట ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలకు తెగబడకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చెసేలా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు .ఇదిలా వుండగా నల్లగుట్ట పొడవునా దాదాపు చాలావరకు ప్రభుత్వ భూమి వుందని అది ఆక్రమణకు గురికాకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర- మదనపల్లి: విశ్వ విఖ్యాత భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి రోజున జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏఆర్ సురేష్ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి పిల్లలందరికీ పంచిపెట్టారు. ముఖ్య అతిథులుగా హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి, వి సుధాకర్ రెడ్డి , వి ఎస్ ఆర్ గ్రూప్స్ అధినేత పాల్గొన్నారు. ఆగస్టు 29 న భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా క్రీడా దినోత్సవంను క్రీడాకారులు ,క్రీడ అభిమానులు ,క్రీడ పోర్చాహకులు , వేడుకగా జరుపుకుంటారు. జాతీయ క్రీడా దినోత్సవంను భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ గౌరవ సూచకంగా ఆయన పుట్టిన రోజైన ఆగష్టు 29 న జరుపుకుంటారు. ఇతర క్రీడాకారులకు అందిస్తున్న ప్రోత్సాహక సర్టిఫికెట్ల తరహాలో కరాటే క్రీడాకారులకు, శిక్షకులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ,అవార్డులు ఇవ్వాలి. తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ వీ ఎం నాగరాజ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కరాటే క్లబ్ సెక్రటరీ ఎం మణి సాయి, కరాటే మాస్టర్లు మహేశ్వర్, అనిత్ కృష్ణ, కరాటే బ్లాక్ బెల్ట్ జోషిత రెడ్డి, సుహానా, హరికృష్ణ, కరాటే విద్యార్థులు వారి తల్లిదండ్రులు అత్యధికంగా పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర- మదనపల్లి : కుటుంబ కలహాలతో ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మంగళవారం మొలకలచెరువు మండలంలో చోటుచేసుకుంది. బాధితురాలి కుటుంబీకుల కథనం మేరకు.. మండలంలోని సోంపల్లి పంచాయతీ, యేసువారిపల్లికి చెందిన నారాయణ మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య రాధా (35) మందలించింది. దీంతో నారాయణ భార్యను దూషించడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఉన్న పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి చికిత్సల నిమిత్తం హుటాహుటిన ఆమెను మొలకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్య చికిత్సలు అందించి పరిస్థితి విషమంగా ఉందని వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని సూచించారు. కేసు దర్యాప్తులో ఉందని మొలకలచెరువు పోలీసులు తెలిపారు.

10 లీటర్ల సారాయి స్వాధీనం-ఒకరు అరెస్ట్: కేసు నమోదు

విశాలాంధ్ర-పీలేరు: రాబడిన సమాచారము మేరకు కె .వి .పల్లి మండలము, నక్కలదిన్నే వడ్డే పల్లి గ్రామము వద్ద దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన ఏ. యల్లప్ప అను అతను వద్ద 10 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం అయినదనీ పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.వై.గురుప్రసాద్ తెలిపారు.ఈ దాడులలో పీలేరు ఎస్ఈబి ఎస్ఐ.లక్ష్మి నరసయ్య,హెడ్ కానిస్టేబుల్ యోగానంద, మునిసుందరం లు, కానిస్టేబుల్ లు సుధాకర్, బాలకృష్ణలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై బూత్‌ల వారీగా అధికారుల పరిశీలన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు మండలంలో ఓటర్ల జాబితాపై మంగళవారం పోలింగ్ బూతుల వారీగా అన్నమయ్య జిల్లా పరిశ్రమల అధికారి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్ఓ) కె.భాస్కర్, తాహశీల్దారు బి. రామమోహన్ తదితరులు నిష్పక్షపాతంగా ఓటర్ల నివాసాల వద్దకు వెళ్ళి ఓటర్ల జాబితా పరిశీలించారు. రాజకీయ పార్టీల నుండి విమర్శలకు తావివ్వకుండా జాగ్రత్తగా పరిశీలించారు. ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు తొలగింపులు తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఓట్ల తొలగింపుపై పునఃపరిశీలించాలని ఎన్నికల కమిషన్ ఆదేచించిన నేపథ్యంలో అదికార యంత్రాంగం పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితా పరిశీలించే ప్రక్రియ చేపట్టారు. నిష్పక్షపాతంగా పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దారు అమరేశ్వరి, ఎన్ఫోర్స్మెంట్ డిటి రెడ్డి ప్రసాద్, ఆర్ఐ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, విఆర్ఓలు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు : కడప కర్నూలు హైవే సమీపంలో ప్రకృతి ఒడిలో నెలకొల్పబడిన బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో ఆగస్టు 29వ తారీకును పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కడప డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ వీర కిషోర్గారు మరియు కడప ఎంపీడీవో బీరం శ్రీకాంత్ రెడ్డి గారు విచ్చేశారు. మొదట కార్యక్రమాన్ని క్రీడాజ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. జాతీయ జెండాను మరియు క్రీడా జెండాను ముఖ్య అతిధులు ఎగురవేసి గౌరవ వందనం చేశారు.వివిధ రకాల క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు మరియు వ్యాయామశిక్షణ ఉపాధ్యాయులు మైదానం చుట్టూ కవాతును నిర్వహించారు.